News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :15 | ఖమ్మం | బుధవారం మార్చి 5, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## దేశంలో కార్పొరేట్ రాజ్యం

- భారత్ ఉత్పత్తిదారుల దేశంగా ఉండాలి.. పెట్టుబడిదారుల దేశంగా కాదు
- ప్రజలపై భారీగా పన్నుల భారం
- అభివృద్ధికి పాలకులు కృషి చేయాలి
- కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ఛార్జి మీనాక్షి నటరాజన్
- నాంపల్లిలో ప్రజా ఉద్యమాల జాతీయ వేదిక 30వ వార్షికోత్సవం



హైదరాబాద్: ప్రజాస్వామ్యంలో ఎవరైనా తమ సమస్యలపై ప్రభుత్వాలను, పాలకులను ప్రశ్నించే హక్కు ఉందని.. ఇందుకోసం ప్రత్యేక అనుమతులు అవసరం లేదని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. మంగళవారం (మార్చి 4) హైద్రాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ప్రజా ఉద్యమాల జాతీయ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ మహా సభలకు మీనాక్షి నటరాజన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పర్యావరణ ఉద్యమకారురాలు మేధాపాట్కర్ లాంటి వారు మూసీ నది పరివాహక ప్రాంతంలో పర్యటించడానికి వెళ్తే పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు అలా అడ్డుకోవడం సరికాదు. ప్రజాస్వామ్యంలో ప్రజలతో మాట్లాడే హక్కు ప్రతి ఒక్కరికి ఉందన్నారు. ఉద్యమాల్లో

వివరాలు 2లో..



## రూ. 1,891 కోట్ల బకాయిలు చెల్లించండి..

### కేంద్ర మంత్రికి సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ వినతి

- కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషితో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ భేటీ
- కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యంపైనా చర్చ
- హస్తినలో రెండో రోజు ముఖ్యమంత్రి బిజీబిజీ

వివరాలు 2లో..

### పీఎం కుసుమ్ స్కీమ్ అనుమతులు పునరుద్ధరించండి

న్యూఢిల్లీ: తెలంగాణ రాష్ట్రానికి పీఎం కుసుమ్ పథకం కింద గతంలో ఇచ్చిన 4 వేల మెగావాట్ల సోలార్ విద్యుదుత్పత్తికి అనుమతులను పునరుద్ధరించాలని కేంద్ర ఆహార పౌర సరఫరాలు, పునరుత్పాదక ఇంధన వనరుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు గతంలో 4 వేల మెగావాట్లకు అనుమతులు ఇచ్చిన కేంద్రం, తర్వాత దానిని



## ప్రముఖ సింగర్ కల్పన ఆత్మహత్యాయత్నం

- హైదరాబాద్ నిజాంపేటలో ఉంటున్న సింగర్ కల్పన
- నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం
- తలుపులు బద్దలు కొట్టి కాపాడిన పోలీసులు

వివరాలు 2లో..



## మీ కుల గజ్జిని అమెరికాపై రుద్దొద్దు

### గుజరాత్ పటేల్ కు గడ్డిపెట్టిన బ్రాండెన్ గిల్




ఏ దేశమేగినా.. ఎందుకాలిడినా పొగడరా మీ భూభారతిని అన్నారు కానీ.. నీ కులాన్ని పొగుడు.. నీ కుల గజ్జిని ఆ దేశంపై రుద్దు అనలేదు.. ఇప్పుడు ఎందుకు ఈ సందర్భం అంటారా.. అమెరికా వెళ్లి అక్కడ వ్యాపారాలు, ఉద్యోగాలు చేస్తున్న గుజరాతీల చేసిన

వివరాలు 2లో..



## మార్చి 22లోపు సమాధానం చెప్పండి..

### ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసులో కీలక పరిణామం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసు... తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు
- అసెంబ్లీ సెక్రటరీ, ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు
- మార్చి 22లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశం
- తదుపరి విచారణ మార్చి 25కి వాయిదా

పార్టీ ఫిరాయించి కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్ ను ఈరోజు సుప్రీంకోర్టు విచారించింది. రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ

వివరాలు 2లో..

## ఈవీఎం అయినా... బ్యాలెట్ అయినా గెలుపు కూటమిదే

- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం
- టీడీపీ కార్యాలయంలో విజయోత్సవ సభ
- హాజరైన మంత్రి నారా లోకేశ్
- జగన్ కు కొత్త పేరు పెట్టానని వెల్లడి

ఈవీఎం అయినా.. బ్యాలెట్ అయినా గెలుపు కూటమిదే అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల ఘన విజయం నేపథ్యంలో టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విజయోత్సవ సంబరాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 9 నెలల్లో అధికారంలోకి రావడమైనా, 9 నెలల్లో సంక్షేమం,



వివరాలు 2లో..

## నేడు, రేపు ఢిల్లీకి సీఎం చంద్రబాబు



వివరాలు 2లో..

- 5న ఉదయం గన్నవరం విమానాశ్రయం నుంచి ఢిల్లీ పయనం
- ప్రధాని మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులతో సీఎం భేటీ
- అదేరోజు రాత్రి ఢిల్లీ నుంచి విశాఖపట్నంకు తిరుగు పయనం
- 6న ఉదయం దగ్గుబాటి వెంకటేశ్వరరావు పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం
- ఆ రోజు మధ్యాహ్నం 1.50 గంటలకు విశాఖ నుంచి మళ్లీ ఢిల్లీకి చంద్రబాబు

## కేసీఆర్‌ను ఎమ్మెల్యేగా అనర్హుడని ప్రకటించండి..

### హైకోర్టులో పిల్ దాఖలు




తెలంగాణ మాజీ ముఖ్య మంత్రి. .ప్రతిపక్షనేత.. బీఆర్ ఎస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖరరావు(కేసీఆర్)ను అనర్హుడిగా ప్రకటించాలని హైకోర్టులో పిల్ దాఖలైంది.

వివరాలు 2లో..

## మంత్రదండం లేదు.. బ్రాండ్ ఉంది



వివరాలు 2లో..

- అందుకే ఒక్కొక్కటీ చక్కబెడుతున్నాం
- 141 కార్పొరేషన్లకు చెల్లించే వడ్డీలు తగ్గేలా మంత్రాంగం
- అప్పులపై రెండేళ్ల మారటోరియంకు అడుగులు
- చంద్రబాబు ఇమేజితో ముందుకు వస్తున్న బ్యాంకులు
- బడ్జెట్‌పై చర్చకు ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ సమాధానం
- ఆర్థిక వ్యవస్థను చక్కబెడుతున్న తీరుపై ప్రజంటేషన్

## గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్‌లో .. 28 వేల మందికి ఓటేసుడు రాలే

- అంకెకు బదులు టిక్‌లు, సర్కిళ్లు, పేర్లు రాసిన టీచర్లు, గ్రాడ్యుయేట్లు
- పోలైన ఓట్లలో 10 శాతానికిపైగా చెల్లలే
- గ్రాడ్యుయేట్ల ఓట్లలో భారీగా ఇన్ వ్యాలిడ్

కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు నిర్వహించిన పోలింగ్ లో కొందరు గ్రాడ్యుయేట్లు, టీచర్లకు ఓటేయడం రాలేదు. ఫలితంగా గ్రాడ్యుయేట్‌స్థానంలో

వివరాలు 2లో..





## పోసానిపై మరో కేసు - గుంటూరు జైలు నుంచి ఆదోనికి తరలింపు

- పోసానిని వెంటాడుతున్న వరుస కేసులు
- ఆదోని త్రీ టౌన్ పీఎస్ లో పోసానిపై మరో కేసు
- పీటీ వారెంట్ పై పోసానిని అదుపులోకి తీసుకున్న ఆదోని పోలీసులు

వివరాలు 2లో..

# రూ. 1,891 కోట్ల బకాయిలు చెల్లించండి..

భారత ఆహార సంస్థకు (ఎఫ్‌సీఐ) 2014–15 ఖరీఫ్ కాలంలో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించి తెలంగాణకు రావాల్సిన రూ.1,468.94 కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలని కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం(మార్చి 4) కేంద్ర మంత్రిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వీరు.. గతంలో అదనపు లెవీ సేకరణకు సంబంధించిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించిన విషయాన్ని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. బకాయిలు పెట్టి పదేళ్లయినందున తక్షణమే విడుదల చేయాలని ఆయనను కోరారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద 2021 మే నుంచి 2022 మార్చి వరకు సరఫరా చేసిన అదనపు బియ్యం, 2022 ఏప్రిల్ నెలలో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన ఉత్తర్వులను ధ్రువీకరించుకొని.. వీటికి సంబంధించిన బకాయిలు రూ.343.27 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రికి సీఎం, మంత్రి విజ్ఞప్తి చేశారు. అలాగే 2021 జూన్ నుంచి 2022 ఏప్రిల్ వరకు నాన్ ఎన్ఎఫ్ఎస్ఏ (నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్) కింద పంపిణీ చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ.79.09 కోట్లు వెంటనే విడుదల చేయాలని వారు కోరారు. సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) గడువు నెల రోజుల చొప్పున కాకుండా కనీసం నాలుగు నెలలు పొడిగించాలని, అప్పుడే సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తవని వీరు.. కేంద్ర మంత్రి జోషికి తెలియజేశారు.

**4వేల మెగావాట్ల సోలార్ విద్యుత్..**

రాష్ట్రానికి పీఎం కుసుమ్ కింద గతంలో ఇచ్చిన 4 వేల మెగావాట్ల సోలార్ విద్యుదుత్పత్తికి అనుమతులు పునరుద్ధరించాలని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గతంలో నాలుగు వేల మెగావాట్లకు అనుమతులిచ్చి.. తరువాత రోజుల్లో దాన్ని కేంద్రం వెయ్యి మెగావాట్లకు కుదించిన విషయాన్ని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుదుత్పత్తిని ప్రోత్సహిస్తున్న విషయాన్ని కేంద్ర మంత్రికి వివరించారు. పౌరసరఫరాల శాఖ బకాయిల విడుదల, 4వేల మెగావాట్ల మంజూరు సోలార్ విద్యుత్ అనుమతుల పునరుద్ధరణ విషయాల్లో కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు.

# పీఎం కుసుమ్ స్కీమ్ అనుమతులు పునరుద్ధరించండి

- మొదటి పేజి తరువాయి

వెయ్యి మెగావాట్లకు కుదించిన విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంలో భాగంగా మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సోలాల్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు కేంద్ర మంత్రికి వివరించిన సీఎం రేవంత్.. గతంలో మంజూరు చేసిన 4 వేల మెగావాట్ల ఉత్పత్తి అనుమతులను పునరుద్ధరించాలని రిక్వెస్ట్ చేశారు.మంగళవారం (మార్చి 4) సీఎం రేవంత్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ఢిల్లీలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి రాష్ట్రానికి సంబంధించి పెండింగ్ అంశాలను వివరించారు. భారత ఆహార సంస్థకు (%ఖీజ×%) 2014–15 ఖరీఫ్ కాలంలో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించి తెలంగాణకు బకాయి పెట్టిన రూ.1,468.94 కోట్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. అప్పట్లో అదనపు లెవీ సేకరణకు సంబంధించిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించిందని, వాటిని వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన (%ూవీ+ఖూ%) కింద మే 2021 నుంచి మార్చి 2022 వరకు సరఫరా చేసిన అదనపు బియ్యం, 2022 ఏప్రిల్ నెలలో సరఫరా

చేసిన బియ్యానికి సంబంధించిన ఉత్తర్వులను ధ్రువీకరించుకుని అందుకు సంబంధించిన బకాయిలు విడుదల చేయాలని చెప్పారు. జూన్ 2021 నుంచి ఏప్రిల్ 2022 వరకు నాన్ ఎన్ఎఫ్ఎస్ఏ (నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్) కింద పంపిణీ చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ.79.09 కోట్లను కూడా వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ విషయాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు.

# మంత్రదండం లేదు.. బ్రాండ్ ఉంది

“ఆర్థికమంత్రిగా కాళ్లకు సంకెళ్లు ఉన్నాయి. శుక్రవారం వస్తోందంటే భయం వేస్తోంది. ఏ బ్యాంకు ఏ అప్పు ఎప్పుడు చెల్లించాలంటుందో, లేక సోమవారం ఏది ఆపేస్తామని చెబుతుందో అని ఆందోళన ఉంది. వైకాపా పాలన చేసిన ఆర్థిక విధ్వంసం ఫలితాలు నిత్యం అనుభవిస్తున్నా. ఒకవైపు బకాయిలు, అప్పులు, వడ్డీలు, మరోవైపు అనేక డిమాండ్లు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితోనే గాడిన పెట్టగలమన్న నమ్మకం కలుగుతోంది. మా వద్ద డబ్బులు సృష్టించే మంత్రదండం ఏదీ లేదు. చంద్రబాబు బ్రాండ్ ఉంది. ఆయన విజన్‌లో వెళ్తే రాష్ట్రం గాడినపడుతుంది’ అని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శాసనసభలో మంగళవారం ఆయన బడ్జెట్‌పై చర్చకు సమాధానం ఇచ్చారు. వైకాపా ఆర్థిక విధ్వంసం, చక్కబెడుతున్న విధానంపై ఆయన ప్రజంటేషన్ ఇచ్చారు. ఆ వివరాలు ఇవే.

**ఏమిటీ చంద్రబాబు? ఏమిటీ జీఎస్‌డీపీ గోల?**

ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడూ జీఎస్‌డీపీ వృద్ధి అంటూ ఉంటారు. నేనూ అప్పట్లో ఏమిటీ గోల అనుకునేవాణ్ణి. 2014-19 మధ్య తెదేపా ప్రభుత్వంలో వ్యవసాయంలో 16% సేవల రంగంలో 11.9శాతం వృద్ధి సాధించాం. అదే జగన్ ప్రభుత్వంలో 3%కు వృద్ధి పడిపోయింది. అదే వృద్ధి కొనసాగి ఉంటే మరో రూ.76,195 కోట్ల ఆదాయం వచ్చేది. వృద్ధితో ఆదాయం ఎలా? నేను ఐదెకరాల్లో వేరుసెనగ పండించాను. 50 బస్తాలు వచ్చింది. అందుకు తగ్గట్టుగా 10-15 బస్తాల విలువైన అప్పు ఎవరైనా ఇస్తారు. ఆ అప్పు మళ్లీ పెట్టుబడిగా పెడతాను. అదే నేను 80 బస్తాలు పండిస్తే అందుకు తగ్గట్టుగా నా ఆదాయం పెరుగుతుంది. అప్పు తీసుకునే సామర్థ్యమూ పెరుగుతుంది. అదే చంద్రబాబు జీఎస్‌డీపీ రహస్యం. ఉత్పత్తి ఎంత పెరిగితే సంపద అంత పెరుగుతుంది. మనకు అప్పు ఎక్కువ వస్తుంది. ఆ అప్పులతో ప్రాజెక్టులు, మౌలిక సౌకర్యాలపై ఖర్చుచేస్తే మళ్లీ సంపద పెరుగుతుంది.

**ఇలా గాడిన పెడుతున్నాం...**

**జగన్ ప్రభుత్వాన్ని తిడుతూ కాలయాపన చేయడం లేదు. సరిదిద్దుతున్నాం.**

1. సాధారణంగా 8-9% వడ్డీకి అప్పులు తీసుకుంటారు. అలాంటిది వైకాపా ప్రభుత్వం 10-13.5% వరకూ అప్పులు చేసింది. ఏపీ పవర్ డెవలప్‌మెంట్ కంపెనీకి రూ.154 కోట్ల అప్పు ఉంది. వడ్డీ 13.4%. అంటే ఏడాదికి 20.6 కోట్లు చెల్లించాలి. మొత్తం 141 కార్పొరేషన్ల వడ్డీ రేట్లను 9%కు తగ్గించేలా బ్యాంకులను సంప్రదిస్తున్నాం. చంద్రబాబు బ్రాండ్ వల్ల బ్యాంకులూ ముందుకొస్తున్నాయి. ఏపీ పవర్ డెవపల్‌మెంట్ కార్పొరేషన్ రుణానికే వడ్డీభారం రూ.13 కోట్లకు తగ్గుతుంది. ఇలా రూ.లక్ష కోట్లపై ఇంకెంత వడ్డీ తగ్గుతుంది.
2. రాష్ట్రంలో దీర్ఘకాలిక రుణాలపై రెండేళ్ల మారటోరియానికి ప్రయత్నిస్తున్నాం. ఏప్రిల్ నుంచి బ్యాంకర్లతో చర్చలు ప్రారంభం కానున్నాయి. ఐదేళ్ల రుణాలను ఏడేళ్లకు పెంచేలా చర్యలు తీసుకుంటాం.
3. కేంద్రం సాక్సి కింద రాష్ట్రాలకు 50 ఏళ్లపాటు వడ్డీలేని రుణాలు ఆస్తుల సృష్టికి ఇస్తోంది. జగన్ ప్రభుత్వం కిందటేడాది రూ.4,079 కోట్లే తేగలిగింది. ఈ ఏడాది రూ.7,200 కోట్లు తీసుకొచ్చాం.

# గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్‌లో .. 28 వేల మందికి ఓటేసుడు రాలే

- మొదటి పేజి తరువాయి

సుమారు 28 వేల ఓట్లు, టీచర్‌స్థానంలో 871 ఓట్లు చెల్లకుండాపోయాయి. తాము ఓటేయదల్చుకున్న అభ్యర్థుల ఎదురుగా బాక్స్ లో 1,2, 3, 4, 5 లాంటి అంకెలకు బదులు టిక్ లు పెట్టడం, సర్కిల్స్ గీయడం, పేర్లు రాయడం, సిగ్నేచర్ చేయడం, కామెంట్స్ రాయడంలాంటి చర్యలతో ఆ ఓట్లన్నీ ఇన్ వ్యాలిడ్ అయ్యాయి. పోలైన మొత్తం ఓట్లలో చెల్లని ఓట్ల సంఖ్య 11 శాతానికి పైగానే ఉంది.

**అవగాహన లోపంతోనే..**

గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లంతా ఉన్నత విద్యావంతులే. టీచర్లయితే అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ డ్యూటీకి రెగ్యులర్ గా వెళ్తుంటారు. అయినా, తాము ఓటేసే విషయానికి వచ్చేసరికి నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కరీంనగర్–, మెదక్,– ఆదిలాబాద్,– నిజామాబాద్ గ్రాడ్యుయేట్ స్థానంలో మొత్తం 3.55 లక్షల ఓట్లలో సుమారు 2,52,100 ఓట్లు పోలయ్యాయి. ఇందులో సుమారు 28 వేల ఓట్లు చెల్లకుండాపోయాయి. సోమవారం నిర్వహించిన టీచర్ ఎమ్మెల్సీ కౌంటింగ్ లోనూ చెల్లని ఓట్లు వెలుగు చూశాయి. మొత్తం 27,088 మంది ఓట్లకుగాను 25,041 ఓట్లు పోలవగా.. అందులో 871 ఓట్లు ఇన్ వ్యాలిడ్ అయ్యాయి. నల్గొండ, వరంగల్, ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీలోనూ 499 ఓట్లు చెల్లకుండా పోయాయి. ఇండిపెండెంట్ అభ్యర్థులకు వచ్చిన ఓట్ల కంటే చెల్లని ఓట్లే అధికంగా ఉండడం గమనార్హం. చాలా మంది ఓటర్లు తమకు నచ్చిన అభ్యర్థికి ఓటేయాలనే ఉద్దేశంతో ఆ అభ్యర్థి ఒక్కరి ఎదుటే టిక్ పెట్టడం, రౌండ్ మార్క్ చేయడంతో ఓట్లు చెల్లకుండాపోయాయి. ఇలాంటి ఓట్లను చూసిన అభ్యర్థులు అవన్నీ తమకు పడే ఓట్లేనని.. కానీ, చెల్లకుండాపోయాయని ఆవేదన చెందడం తప్ప ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది.

**ముందస్తు ప్రచారం లేకనే..**

చాలా మంది గ్రాడ్యుయేట్లకు పోలింగ్ రోజు పోలిం గ్ బూత్ కు వచ్చే వరకు ఓటు వేసే విధానంపై అవగాహన ఉండడం లేదు. ఓటు వేసే విధానంపై మీడియా, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసే అవకాశం ఉన్నప్పటికీ.. ఎన్నికల సంఘం పట్టించుకోకపోవడంపైనా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కరీంనగర్ లో ఎమ్మెల్సీ ఓట్ల కౌంటింగ్ సందర్భంగా పలు పార్టీలకు చెందిన అభ్యర్థులు, ఇండిపెండెంట్లు కూడా ఇదే విషయాన్ని లేవనెత్తారు.

**అప్పుడు 9,932 .. ఇప్పుడు 28 వేల ఓట్లు ఇన్ వ్యాలిడ్**

2019లో మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికలో 9,932 ఓట్లు చెల్లకుండా పోయాయి. అప్పుడు పోలైన ఓట్లలో 9.5 శాతం ఓట్లు చెల్లలేదు. ఈ సారి అంతకంటే ఎక్కువగా 28 వేల ఓట్లు (11 శాతం) ఇన్ వ్యాలిడ్ అయ్యాయి. 2019లో జరిగిన మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో 533 మంది టీచర్ల ఓట్లు చెల్లలేదు. ఈ సారి ఆ సంఖ్య మరింత పెరిగి 871 మంది ఓట్లు చెల్లకుండా పోయాయి.

# ఈవీఎం అయినా... బ్యాలెట్ అయినా గెలుపు కూటమిదే

- మొదటి పేజి తరువాయి

అభివృద్ధి చేసి చూపించినా ఒక్క టీడీపీకే సాధ్యం అని ఉద్ఘాటించారు. “9 నెలల్లోనే పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత విశ్వ విఖ్యాత స్వర్గీయ నందమూరి తారకరామారావు గారిది. 9 నెలల్లో రాష్ట్రానికి అభివృద్ధి, సంక్షేమమేంటో చేసి చూపించిన పేదల నాయకుడు, మన ప్రియతమ నాయకుడు మన చంద్రన్న గారు. వేదికపై ఉన్న పెద్దలందరికీ నమస్కారాలు. ఈ విజయం ఒక చరిత్ర. పార్టీ ఆవిర్భావం తర్వాత మొదటి సారి ఐదుకు ఐదు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలకు గాను ఐదు ఎమ్మెల్సీలు టీడీపీ కైవసం చేసుకుంది. మండలిలో మన ఎమ్మెల్సీలు పులుల్లా పనిచేస్తున్నారు. మరో ఇద్దరు నాయకులు కౌన్సిల్ కు రాబోతుండటం చాలా ఆనందంగా ఉంది. ఇంతటి విజయాన్ని అందించిన గ్రాడ్యుయేట్లకు, గెలుపు కోసం పనిచేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు, జోనల్ కోఆర్డినేటర్లు, ప్రత్యేకంగా నాకు ప్రాణ సమానమైన కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు” అంటూ పేర్కొన్నారు.

**ఆయనకు కొత్త పేరు పెట్టా... ఆ పేరు ఇదే!**

ప్రజలు కొట్టిన దెబ్బకి పులివెందుల ఎమ్మెల్యే ఇంకా కోలుకోలేదు. ఆయనకు కొత్త పేరు పెట్టా. ఆయన ఒక రోజు ఎమ్మెల్యే. అసెంబ్లీ సమావేశాలు పెడితే ఒక్క రోజు మాత్రమే వస్తారు. ప్రతిపక్ష హోదా ప్రజలు ఇవ్వకపోయినా అసెంబ్లీకి ఒక రోజు వచ్చి ప్రతిపక్ష హోదా కావాలని అడిగి బెంగుళూరు పారిపోతారు. అందుకే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని పోటీకి పెడితే డిపాజిట్ రాదని, అందుకే అభ్యర్థిని నిలిపే దమ్ము, ధైర్యం లేక వెనక్కి వెళ్లారు. 2023 లో జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు గుర్తున్నాయా? అప్పుడు జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు గేమ్ ఛేంజర్ గా మారాయి. ఆ ఎన్నికలతో రాష్ట్ర ముఖ చిత్రం మారిపోయింది. పార్టీ ఆవిర్భావం తర్వాత మొదటిసారి 8 నెలల ముందే మనం అభ్యర్థులను ప్రకటించుకున్నాం. పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా రామ్ గోపాల్ రెడ్డి గారు, తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా శ్రీకాంత్ కంచర్ల గారు, ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా వేపాడ చిరంజీవి రావు గారు... ఆ రోజు ఘన విజయం సాధించారు. ఆ ఎన్నికల దెబ్బకే వైసీపీకి దిమ్మతిరిగింది. ఆ రోజు నుంచే సీన్ రివర్స్ అయింది. కట్ చేస్తే 164 సీట్లతో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. ఓ వైపు మోదీ మేనియా, మరోవైపు బాబు గారి బ్రాండ్, ఇంకోవైపు నాకు అన్న సమానులైన పవనన్న పవర్ దెబ్బకు వైసీపీ దిమ్మతిరిగి దుకాణం బంద్ అయింది.

**చట్టాన్ని ఉల్లంఘించిన వారెవరినీ వదిలిపెట్టం**

ఈ రోజు నేను ఎక్కడికి వెళ్లినా రెడ్ బుక్ గురించి అడుగుతున్నారు. రెడ్ బుక్ తన పని తాను చేసుకుంటూ వెళుతుంది. చట్టాన్ని ఉల్లంఘించి కార్యకర్తలు, ప్రజల్ని ఇబ్బంది పెట్టిన వారిని వదిలిపెట్టం. ఆ ప్రక్రియ ప్రారంభం అయింది. అంతేగాని ఎవరినో వదిలిపెడతామనే అనుమానాలు వద్దు.

# మీ కుల గజ్జిని అమెరికాపై రుద్దొద్దు

- మొదటి పేజి తరువాయి

వ్యవహారం ఇప్పుడు అమెరికా వ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యింది. వాళ్లు చేసిన అత్యుత్సాహం.. ఇప్పుడు అమెరికాలోని గుజరాతీలకే కాదు ఇండియన్స్ కు ముప్పుగా వాటిల్లింది. ఇంతకీ గుజరాతీలు అమెరికాలో ఏం చేశారు.. దానికి అమెరికా కాంగ్రెస్ సభ్యుడు ఇచ్చిన సమాధానం ఏంటో చూద్దాం..

డిలాన్ పటేల్ అనే గుజరాతీ వ్యక్తి చేసిన కామెంట్ చూస్తే.. నా కులం (లేవా పాటిదార్ సమాజ్) వాలీబాల్ టోర్నమెంట్ అమెరికాలోని డల్లాస్ లో జరుగుతుంది. అమెరికాలో 40 వేల మంది మా లేవా పాటిదార్ సమాజ్ (గుజరాత్) కులపోళ్లు ఉంటే.. 8 వేల మంది ఈ వాలీబాల్ టోర్నమెంట్ కు వచ్చారు. వీళ్లందరూ గుజరాత్ నుంచి అమెరికా వచ్చారు. వీళ్లందరికీ అమెరికా దేశ వ్యాప్తంగా హోటల్స్, రెస్టారెంట్లు, గ్యాస్ స్టేషన్లు ఉన్నాయి అంటూ కామెంట్ చేశారు డిలాన్ పటేల్. దీనిపై అమెరికన్ కాంగ్రెస్ సభ్యుడు, రిపబ్లికన్ పార్టీ నేత బ్రాండెన్ గిల్ ఘాటుగా స్పందించారు. అమెరికా అనేది అవకాశాల గడ్డ.. అమెరికా అవకాశాల భూమి.. కుల వ్యవస్థ లేదు కాబట్టే అమెరికా ఇలా ఉంది. విదేశీయుల విశ్వాసాలు, నమ్మకాలు, కుల వ్యవస్థను దిగుమతి చేసుకోవటం.. అమెరికా శ్రేయస్సు, స్వేచ్ఛను నిలబెట్టుకోలేం. సరైన ఇమ్మిగ్రేషన్ నిబంధనలు పాటించనట్లయితే అమెరికా ఆత్మగౌరవం, సంస్కృతికి ఆత్మహత్య అవుతుంది అంటూ రిప్లయ్ ఇచ్చారు బ్రాండెన్ గిల్. అమెరికా ఇమ్మిగ్రేషన్ ను హెచ్చరిస్తూ.. ట్రంప్ ప్రభుత్వాన్ని అప్రమత్తం చేస్తూ అమెరికా కాంగ్రెస్ సభ్యుడు, రిపబ్లికన్ నేత బ్రాండెన్ గిల్ చేసిన ఎక్స్ కామెంట్ ఇప్పుడు పెద్ద ఎత్తున చర్చనీయాంశం అయ్యింది. అమెరికాలో నిబంధనలకు విరుద్ధంగా ఉంటున్న ఇండియన్స్ ను వెనక్కి పంపిస్తున్న సమయంలో.. అందులోనూ అమెరికాలో ఇల్లీగల్ గా ఉంటూ పట్టుబడుతున్న వాళ్లలో గుజరాతీలు కూడా ఉండటంతో ఇప్పుడు ఈ అంశం చర్చనీయాంశం అయ్యింది. గుజరాతీ పటేల్ కుల ప్రస్తావన అనేది అమెరికాకు సైతం ఆగ్రహం తెప్పించింది.

# మార్చి 22లోపు సమాధానం చెప్పండి..

## ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసులో కీలక పరిణామం

- మొదటి పేజి తరువాయి

అసెంబ్లీ సెక్రటరీ, ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. మార్చి 22లోగా నోటీసులకు సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. తదుపరి విచారణను మార్చి 25కి వాయిదా వేసింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ ధర్మాసనం ఈ పిటిషన్ ను విచారించింది. విచారణ సందర్భంగా జస్టిస్ గవాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్య విధానాలకు సరైన సమయం అవసరమని వ్యాఖ్యానించారు. మీరు నిర్ణయం తీసుకోవడానికి ఎంత సమయం కావాలో చెప్పాలని అన్నారు. రీజనబుల్ టైమ్ అంటే ప్రస్తుత అసెంబ్లీ కాల పరిమితి ముగిసేంతవరకా? అని ప్రశ్నించారు.

# కేసీఆర్‌ను ఎమ్మెల్యేగా అనర్హుడని ప్రకటించండి..

- మొదటి పేజి తరువాయి

కేసీఆర్ అసెంబ్లీకి రావడంలేదని విజయ్‌పాల్‌రెడ్డి దాఖలు చేసిన పిల్‌ను హైకోర్టు విచారణ చేపట్టింది. కేసీఆర్ ప్రతిపక్ష నేతగా ఉన్నాడని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అసెంబ్లీ వేదికగా చట్ట సభలో ప్రజాసమస్యలను చర్చించాల్సిన బాధ్య ప్రతిపక్షనేతకు ఉంటుందని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ప్రతిపక్ష నేత అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకపోతే అనర్హుడిగా ప్రకటించవచ్చని పిటిషనర్ తరపు న్యాయవాది అన్నారు. కేసీఆర్ ను అనర్హుడిగా ప్రకటించాలని అసెంబ్లీ కార్యదర్శికి ఆదేశాలు జారీచేయాలని హైకోర్టును కోరారు.

ఈ పిల్ ను విచారిస్తున్న ధర్మాసనం ఇందులో జోక్యం చేసుకోవడానికి కోర్టు పరిధి ఏంటని ప్రశ్నించింది. ప్రజాప్రయోజన వ్యాజ్యానికి అర్హత లేదని శాసనసభ వ్యవహారాల తరఫు న్యాయవాది వాదించారు. అయితే ఈ పిల్ విషయంలో కోర్టులు జోక్యం చేసుకోవచ్చని... ఈ మేరకు వాదనలు వినిపించడానికి గడువు కావాలని కోరిన పిటీషనర్ న్యాయవాది కోర్టును కోరారు. ఇరు వాదనలు విన్న ధర్మాసనం రెండు వారాలకు వాయిదా వేసింది.

# పోసానిపై మరో కేసు - గుంటూరు జైలు నుంచి ఆదోనికి తరలింపు

సినీ నటుడు పోసాని కృష్ణమురళిని వరుస కేసులు వెంటా డుతున్నాయి. రోజుకు ఒక జైలు అన్నట్టుగా ఆయన జీవితం మారిపోయింది. అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో నరసరావుపేట పీఎస్ లో నమోదైన కేసులో పోసాని గుంటూరు జైల్లో ఉన్నారు.

మరోవైపు కర్నూలు జిల్లా ఆదోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో కూడా పోసానిపై కేసు నమోదయింది. దీంతో, ఆదోని త్రీ టౌన్ పోలీసులు గుంటూరు జిల్లా జైల్లో ఉన్న పోసానిని పీటీ వారెంట్ పై అదుపులోకి తీసుకున్నారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం గుంటూరు నుంచి ఆయనను ఆదోనికి తరలిస్తున్నారు.తొలుత పోసాని రాజంపేట సబ్ జైల్లో ఉన్నారు. ఆ తర్వాత నరసరావుపేట కోర్టు ఆయనకు రిమాండ్ విధించింది. అయితే తాను అనారోగ్యంతో బాధపడుతున్నానని... తనను నరసరావుపేట జైల్లో కాకుండా గుంటూరు జైలుకు తరలించాలని పోసాని కోరడంతో జడ్జి అంగీకరించారు. జడ్జి ఆదేశాల మేరకు ఆయనను గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. ఇప్పుడు ఆదోని పోలీసులు ఆయనను ఆదోనికి తరలిస్తున్నారు.

# నేడు, రేపు ఢిల్లీకి సీఎం చంద్రబాబు

- మొదటి పేజి తరువాయి

ఏపీ సీఎం చంద్రబాబునాయుడు ఈ నెల 5, 6 తేదీల్లో మరోసారి ఢిల్లీ వెళ్లనున్నారు. 5న ఉదయం గన్నవరం విమానాశ్రయం నుంచి ఢిల్లీ పయనమవుతారు. ఆ రోజు ఢిల్లీలో ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాతో పాటు పలువురు కేంద్ర మంత్రులతో ముఖ్యమంత్రి భేటీ అవుతారు. అదేరోజు రాత్రి ఢిల్లీ నుంచి విశాఖపట్నంకు చేరుకుంటారు. 6వ తారీఖున ఉదయం తన తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచ చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత మధ్యాహ్నం 1.50 గంటలకు విశాఖ నుంచి మళ్లీ ఢిల్లీకి వెళతారు. అక్కడ వివిధ కార్యక్రమాల్లో పాల్గొని, రాత్రికి అక్కడే బస చేస్తారు. 7వ తేదీన అమరావతికి చేరుకుని, వెలగపూడి సచివాలయంలో జరిగే కేబినెట్ సమావేశంలో పాల్గొంటారు. చంద్రబాబు అధ్యక్షతన ఈ సమావేశం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం అవుతుంది.

# ప్రముఖ సింగర్ కల్పన ఆత్మహత్యాయత్నం

కేపీహెచ్‌బీ కాలనీ (హైదరాబాద్): ప్రముఖ గాయని కల్పన ఆత్మహత్యాయత్నం చేశారు. నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు సమాచారం. హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో ఆమె చికిత్స పొందుతున్నారు. ఆత్మహత్యాయత్నానికి కారణం మాత్రం ఇంకా తెలియరాలేదు.కల్పన నిజాంపేటలోని వర్టెక్స్ ప్రీ వీలేజ్ గేటెడ్ కమ్యూనిటీలో నివసిస్తున్నారు. రెండు రోజులుగా వారి ఇంటి తలుపులు తీయకపోవడంతో అనుమానం వచ్చిన సెక్యూరిటీ సిబ్బంది.. అసోసియేషన్‌కు సమాచారం ఇచ్చారు. అసోసియేషన్ సభ్యులు ఆమెతో మాట్లాడేందుకు ఫోన్ చేయగా స్పందించలేదు. దీంతో, ఆమె భర్తకు కాల్ చేసి విషయం చెప్పారు. ఆయన కూడా కల్పనతో మాట్లాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. అసోసియేషన్ సభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇంటికి చేరుకున్న పెట్రోలింగ్ పోలీసులు తలుపులు పగులకొట్టారు. ఇంట్లో కల్పన అచేతన స్థితిలో ఉండటంతో సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కల్పన భర్త చెన్నై నుంచి ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. ప్రస్తుతం కల్పనకు వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. సింగర్ శ్రీకృష్ణ, గాయని సునీత, గీతామాధురి, కారుణ్య ఆస్పత్రికి వచ్చి కల్పన ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు.

# దేశంలో కార్పొరేట్ రాజ్యం

- మొదటి పేజి తరువాయి

నేను మేధా పాట్కర్ లాంటి వారి నుంచి స్ఫూర్తి పొంది ప్రజా ఉద్యమాలు, రాజకీయాల్లోకి వచ్చి పని చేస్తున్నానని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి ప్రశ్నలు లేవనేత్తే హక్కులు ఉన్నాయన్నారు. ప్రస్తుతం దేశంలో కార్పొరేట్ వ్యవస్థ రాజ్యమేలుతోందని.. కానీ గాంధీ కోరుకున్న దేశంగా భారత్ ఉండాలని ఆమె ఆకాంక్షించారు. భారత్ ఉత్పత్తిదారుల దేశంగా ఉండాలి కానీ.. ప్రస్తుతం పెట్టుబడిదారుల దేశంగా ఉందని.. ఈ పద్దతి మారాలని అన్నారు. అందుకోసం నేను కాంగ్రెస్ పార్టీ తరుపున కృషి చేస్తానన్నారు. దేశంలో కోటీశ్వరుడు, సామాన్యులు ఒకే టాక్స్ కడుతున్నారు. అంబానీ, అదానీ, చివరకు పాల పాకెట్ కొనుకునే సామాన్యులు సమానంగా టాక్స్ లు కడుతున్నారు.. ఈ విధానాలు మారాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వాలు పరిమితమైన అధికారులతో ఎన్నుకున్నారు.. కానీ ప్రభుత్వాలు రాజులుగా వ్యవహరించకూడదని సూచించారు.

## కారు ఢీకొనడంతో వృద్ధుడి మృతి




( సీ కే న్యూస్) నల్గొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలో మంగళవారం ఉదయం 6 గంటలకు గ్రామానికి చెందినటువంటి పుట్టల జానయ్య(బక్కయ్య) గ్రామంలోని చాయ్ హోటల్ దగ్గరికి వెళ్లి చాయ్ తాగి వస్తుండగా కారు ఢీకొనడంతో హుటాహుటిన కుటుంబ సభ్యులు మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ కి తరలించడంతో హాస్పటల్ సిబ్బంది ప్రథమ చికిత్స అందిస్తుండగా మరణించడం జరిగింది దీనిపై ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## పేదింటి పెళ్లి కూతురు వివాహానికి సహాయం అందజేసిన సేవ దాత



మార్చ్ 05 ( సీ కే న్యూస్) చేగుంట..చేగుంట మండల కేంద్రానికి చెందిన చాకలి మణెమ్మ యాదగిరిల కూతురు సౌజన్య వివాహం కోసం ప్రముఖ సంఘ సేవకులు వాసవి క్లబ్ జాన్ చైర్మన్ అయిత పరం జ్యోతి 50 కిలోల బియ్యము, చీర అందజేశారు. ఈ కార్యక్రమంలో అయిత సంధ్యారాణి పరంజ్యోతి, సొసైటీ డైరెక్టర్ రఘురాములు, రేఖంధర్ బాబురావు, మాజీ వార్డ్ మెంబర్ కట్టా శ్రీనివాస్, అయిత విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులపై దేవుని ఆశీషులు ఉండాలి


- జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్



మార్చ్ 05 ( సీ కే న్యూస్) చేగుంట : మెదక్ జిల్లా చందాయిపేట గ్రామ బుడ్డస్వర్ణలతభాగ్యరాజ్.తాజామాజీ సర్పంచ్ చందాయి పేట రేపటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే మెదక్ జిల్లా విద్యార్థిని, విద్యార్థులకు తాజామాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ ఆల్ ది బెస్ట్ చెప్పారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నాను అని మీ మంచి భవిష్యత్తు కి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు.అదే విధంగా మంచి ఉత్తీర్ణత సాధించి మ తల్లి తండ్రులకు, మీ అధ్యాపకులకు మంచి పేరు తీసుకరావాలన్నారు.

అల్ ద బెస్ట్

## అన్న తమ్ముళ్ళ గొడువతో అన్న మృతి



మార్చ్ 05 ( సీ కే న్యూస్) చేగుంట: మెదక్ జిల్లా మాసాయి పేట మండల కేంద్రంలో ఇద్దరు అన్నదమ్ముల కుటుంబ కలహాల్లో అన్నపై తమ్ముడు దాడి చేయడంతో అన్న మృతి చెందిన సంఘటన మాసాపేట మండల కేంద్రంలో జరిగింది స్థానికుల వివరాల ప్రకారం మాసాయిపేట గ్రామానికి చెందిన దుంపల రాజు, అతని తమ్ముడు చందు, కుటుంబ కలహాల నేపథ్యంలో సోమవారం రాత్రి గొడవ పడ్డారు, ఈ గొడవలో తమ్ముడు, చందు, అన్న రాజు పై దాడి చేయడంతో రాజు అక్కడికి అక్కడే మృతి చెందాడు, స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు చేగుంట ఎస్సై శ్రీ చైతన్య కుమార్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు,

## నియోజకవర్గం లో విద్యా వ్యవస్థను ఎవరు భ్రష్టు పట్టించారో తేల్చుకుందాం

- ప్రతిపక్షాన్ని కావాలనే గోక్కుంటున్నారు..!
- అధికార పార్టీని అవకాశం దొరికితే తాము గోకుదామని చూస్తుంటే రివర్స్ గా అధికార పార్టీ నాయకులే తమను గోక్కుంటున్నారు
- నియోజకవర్గంలో విద్యా వ్యవస్థను పటిష్ఠం చేసింది మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించే విధంగా పెండింగ్ బిల్లులు మంజూరు చేయనిది మీరే..
- షాద్ నగర్ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎమ్మెస్ నటరాజన్



సి కే న్యూస్ షాద్ నగర్ :మార్చ్ 4:షాద్ నగర్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఏ కార్యక్రమం జరిగినా అధికార పార్టీ నాయకులు ప్రతిపక్షాన్ని గోక్కోవడం సంప్రదాయంగా మార్చుకున్నారని విద్యా వ్యవస్థను నియోజకవర్గంలో ఎవరు భ్రష్టు పట్టించారో తేల్చుకుందామని షాద్ నగర్ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎమ్మెస్ నటరాజన్ సవాల్ విసిరారు. మంగళవారం బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయం లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పట్టణ అధ్యక్షుడు ఎమ్మెస్ నటరాజన్ మాట్లాడారు. ఫరూక్ నగర్ ప్రభుత్వ హైస్కూల్ పాఠశాలకు 43.50 లక్షల రూపాయలు మంజూరు చేయించడం వరకు బాగానే ఉంది కానీ అభివృద్ధి పనులు చేసుకోకుండా ప్రతిపక్షంపై అనవసరపు ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. గతంలో ఇదే పాఠశాలకు తమ నాయకుడు మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 71 లక్షల రూపాయలు మన ఊరు మనబడి కింద మంజూరు చేయించారు.కాంట్రాక్టర్ ఒప్పందం జరిగిందని అయితే తమ ప్రభుత్వం లేని కారణంగా ఆ పనులు అక్కడే నిలిచిపోయాయని గుర్తు చేశారు. అంతకుముందు అదే చోట నిర్మించిన భవనంకు కాంట్రాక్టర్ ఎవరో తెలుసుకోవాలని సూచించారు. పాఠశాల ఆవరణలో నిర్మించిన భవనాలను పరిశీలిస్తే ఎంత నాసిరకంగా కట్టారు అర్థం అవుతుందని నిన్న విమర్శించిన కాంగ్రెస్ నాయకుల్లో సదరు కాంట్రాక్టర్ ఇతరులను విమర్శించడం విడ్డూరంగా ఉందని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తమ నాయకుడు వై అంజయ్య యాదవ్ మన ఊరు మనబడి కింద ఎన్నో పాఠశాలలను తీర్చిదిద్దడం జరిగిందని అన్నారు.

గతంలో డిగ్రీ కళాశాల భవనం ఏడు రూములే నిర్మించి ఉండేదని అంజయ్య యాదవ్ ఎమ్మెల్యే అయ్యాక డిగ్రీ కళాశాలను పూర్తి చేశామని గుర్తు చేశారు. సదరు డిగ్రీ కళాశాలకు 50 లక్షల పైగా వెచ్చించి ప్రహరీ గోడ కడితే దానికి బిల్లు కూడా చెల్లించలేదని మండిపడ్డారు. ప్రభుత్వాలు మారుతున్న క్రమంలో కాంగ్రెస్ టిడిపి టిఆర్ఎస్ పార్టీల ప్రభుత్వాలు ఇప్పటివరకు పాలించాయని నియోజకవర్గానికి చేస్తున్న అభివృద్ధి పనులు మిగిలిన క్రమంలో ఏ ప్రభుత్వం వచ్చిన వాటిని పూర్తిచేసేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈసారి వచ్చాక చేసిన పనులకు కనీసం బిల్లులు కూడా ఇవ్వలేని దుస్థితి ఏర్పడిందని అన్నారు. సర్వ శిక్ష అభియాన్, మన ఊరు మనబడి ప్లాటి ఎన్నో పథకాలతో అభివృద్ధి పనులు విద్యావికాసం జరిగిందన్నారు. జేపీ దర్గా వద్ద ఎస్సీ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్ వద్ద కోట్ల రూపాయలు వెచ్చించి భవనం కట్టలేదా అనీ ప్రశ్నించారు. కొందుర్గు వద్ద కస్తూర్బా పాఠశాల భవనాలను నిర్మించలేదా అని ప్రశ్నించారు. తాము విద్య వ్యవస్థకు బలం చేకూర్చాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డగోలుగా మాట్లాడడం బాగోలేదని అన్నారు. ఎప్పుడు పాడిందే పాటగా ఫరూక్ నగర్ హై స్కూల్ విషయంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ను విమర్శించడం సరికాదని హితవు పలికారు. అధికార పార్టీని అవకాశం దొరికితే తాము గోకుదామని చూస్తుంటే రివర్స్ గా అధికార పార్టీ నాయకులే తమను గోక్కుంటున్నారని దీనివల్ల వాళ్లకే నష్టమని ఎమ్మెస్ నటరాజన్ అన్నారు.

**పాఠశాల భవనం కూల్చాక టేకు కలప ఏమైంది..?**

ఫరూక్ నగర్ ప్రభుత్వ హైస్కూల్ పాఠశాల భవనం కూల్చివేసిన సమయంలో దానికి సంబంధించిన టేకు కలప ప్రస్తావనకు వచ్చింది. అసలు ఆ కలప ఏమైందని ఎవరు తీసుకున్నారని ప్రశ్నించారు. కలప మాయం చేసింది ఎవరని? వారు ఎక్కడి వారని ఈ సందర్భంగా మీడియా సమావేశం సందర్భంగా చర్చకు వచ్చింది. విలువైన కల్ప ఎవరు తీసుకువెళ్లారు ఏం జరిగింది వాటి లబ్ధి ఎవరు పొందారు అన్నది ఇప్పుడు ఈ అంశంలో కొత్త మలుపుగా భావించవచ్చు. ఈ మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు చీపిరి రవి యాదవ్, కానుగు అనంతయ్య, పిల్లి శేఖర్, గుండు అశోక్ యాదవ్, రాజశేఖర్, శీలం శ్రీకాంత్, చిన్న, జూపల్లి శంకర్, మాజీ ఎంపిటిసి భీశ్వర రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## నాణ్యమైన విద్య అందించడమే పాఠశాల ఉపాధ్యాయుల ధ్యేయంకావాలి, డాక్టర్ రాంధన్.

సి కె న్యూస్ మార్చి 4 మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వార్షికోత్సవం పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశం ముఖ్య అతిథిగా హాజరైన ధర్మసాగర్ మండల విద్యాధికారి డాక్టర్ రాంధన్ పాఠశాల దృశ్యమాలిక ది క్రియేటివ్ నెక్సస్ ఆవిష్కరించారు. విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాలల్లో నిర్వహిస్తున్న సృజనాత్మక కార్యక్రమాలు,విద్యార్థుల నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఉపయోగపడుతాయి. సంఖ్య తో నిమిత్తం లేకుండా ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందించాలి. అదే ఉపాధ్యాయుల ప్రస్తుత తక్షణ కర్తవ్యం కావాలని అన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించి అభినందిస్తూ విద్యార్థులు అంది వచ్చిన అవకాశాలను వినియోగించుకుని ఆకాశమే హద్దుగా ఎదుగాలని అన్నారు. ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉమా, భాగ్యలక్ష్మి పాల్గొన్న ఈ



కార్యక్రమంలో విద్యార్థులకు నిర్వహించిన వివిధ ఆటల పోటీలు సాహితీ సాంస్కృతిక పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అతిథులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత,సురేష్, పద్మజ,రాజమ్మ, కిరణ్మయి,ప్రసన్న తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులచే ప్రదర్శించబడిన బృంద నృత్యాలు అహుతులను అలరించాయి.

## మణుగూరు నుండి చర్లకు పడవ ప్రయాణాన్ని పరిశీలించిన కలెక్టర్..



**చర్ల ఇసుక రీచ్ లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 04,మణుగూరు నుండి గోదావరి నదిపై పడవ ప్రయాణం ద్వారా చర్లకు ప్రయాణించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్. మంగళవారం మణుగూరు పర్యటన అనంతరం కలెక్టర్ గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించి, మణుగూరు మల్లేపల్లి నుండి పడవ ద్వారా చర్ల మండలం పెద్దిపల్లి కు ప్రయాణించారు. అనంతరం చర్లలో వీరాపురం, మొగళ్ళపల్లి మరియు చింతకుంట ఇసుకరీచులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రీచ్ లలో రెవెన్యూ, మైనింగ్ మరియు టిఎస్ఎండి లు ఇసుక రవాణా ద్వారా వచ్చే రెవెన్యూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే ఇసుక అక్రమ రవాణాను అరికట్టి, రెవెన్యూ ను పెంచాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇసుక రీచుల్లో నిల్వ ఉన్న ఇసుక స్టాక్ నిల్వలను పరిశీలించారు. ఇసుక రీచుల్లో స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. సొసైటీలు ఇసుక రవాణా ద్వారా రెవెన్యూ చేకూర్చాలని సూచించారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట చర్ల తాసిల్దార్ శ్రీనివాస్ , మైనింగ్ శాఖ అధికారి దినేష్ , సొసైటీ సభ్యులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలు వ్రాసే విద్యార్థిని విద్యార్థులకు అల్ ది బెస్ట్ ..

- బుధవారం నుంచి జరిగే ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ హాజరయ్యు విద్యార్థిని విద్యార్థులకు ఒక పది నిమిషాలుముందే వెళ్లి భయపడకుండా ఎగ్జామ్స్ రాయండి అందరికీ ఆల్ ద బెస్ట్
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

సి కే న్యూస్ షాద్ నగర్ :మార్చ్ 4బుధవారం నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్షలు వ్రాసే విద్యార్థిని విద్యార్థులకు అల్ ది బెస్ట్ తెలిపారు షాద్ నగర్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్.ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ హాజరయ్యు విద్యార్థిని విద్యార్థులకు ఒక పది నిమిషాలుముందే వెళ్లి భయపడకుండా ఎగ్జామ్స్ రాయండి. ఆత్మవిశ్వాసంతో పరీక్షలు వ్రాసి బంగారు భవిష్యత్తుకు నాంది పలకాలని పరీక్షలు వ్రాసే విద్యార్థులు తల్లిదండ్రులకు సమాజానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు .



## ఇంటర్ విద్యార్థులకు ఆల్ ద బెస్ట్

**కాంగ్రెస్ మండల్ జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్**



మార్చ్ 05 ( సీ కే న్యూస్) చేగుంట :మెదక్ జిల్లా చేగుంట మండల్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు విద్యార్థులకు ఆల్ ది బెస్ట్.. ఇంటర్మీడియట్ పరీక్షలకు సిద్ధపడిన సందర్భంగా ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థులు ఎలాంటి ఒత్తిడిలకు లోను కాకుండా ఆత్మవిశ్వాసంతో ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కోరుకుంటున్న చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్, మాట్లాడుతూ విద్యార్థులు మొదటి రోజు పరీక్ష నుంచి చివరి రోజు పరీక్ష వరకు, ఒత్తిడులకు లోను కాకుండా మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం ఇంటర్ పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థి విద్యార్థిరాల్లు పరీక్షలు బాగా వ్రాసి మంచి మార్కులు సాధించి కన్న తల్లిదండ్రులకు, సొంత గ్రామనికి చదివిని కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, వారు కోరారు,

## భయం వద్దు.. ప్రశాంతంగా పరీక్షలు రాయండి

- ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ హాజరయ్యు విద్యార్థిని విద్యార్థులకు ఒక పది నిమిషాలుముందే వెళ్లి భయపడకుండా ఎగ్జామ్స్ రాయండి అందరికీ ఆల్ ద బెస్ట్
- పరీక్షలు రాస్తున్న ఇంటర్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



సి కే న్యూస్ షాద్ నగర్ :మార్చ్ 4:ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలను పొందాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఇంటర్ విద్యార్థులకు సూచించారు. బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పరీక్షలు రాసే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం పరీక్షలు అంటే భయపడవలసిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. అధ్యాపకులు, తల్లిదండ్రులు పరీక్షల పేరుతో తమ పిల్లలపై ఒత్తిడి తేవద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా ప్రోత్సహించాలని కోరారు. సమయపాలన పాటిస్తూ, ఆందోళనకు గురి కాకుండా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలను పొందాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించి ఉన్నత చదువులు చదవాలని కోరారు.

# ఆహా ఏమి రుచి ఓహో ఏమి అధికారులు

- ప్రభుత్వ స్థలమే అని తేల్చిన అధికారులు..
- ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవడం కష్టమేనా ?
- స్థలాన్ని ఎప్పుడు స్వాధీన పరుచుకుంటారు ?
- ఆర్ అండ్ బి రోడ్డు స్థలాన్ని ఆక్రమించి వ్యాపారాలు
- ప్రభుత్వ స్థలాన్ని స్వాధీన పరచుకుపోవడానికి కారణమేంటి ?
- ఇది ఇలాగే వదిలేస్తే ప్రతి ఒక్కరూ ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసే అవకాశం ?
- ప్రభుత్వ స్థలంలోనే అక్రమ కట్టడం మెరుగులు దిద్దుతున్న యజమాని
- మమ్ములను ఎవరు ఏమి చేయలేరు అవేమి మాకు వర్తించవు అంటూ వాళ్ళ పనులు వాళ్ళు
- ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో అధికారులు




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 04,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ప్రశాంత్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో గత మూడు సంవత్సరముల క్రితం మెయిన్ రోడ్డు ప్రక్కన బెతనియ చర్చి ప్రక్కన ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం మొదలుపెట్టారు. ఆనాడు పంచాయతీ రెవెన్యూ అధికారులు స్పందించి అక్కడ ఇది ప్రభుత్వ స్థలమని బోర్డు పెట్టడం జరిగింది. ఎట్టకేల కు బోర్డుని తీసివేసి నిర్మాణం మాత్రం వేగవంతంగా పూర్తి చేశారు. ఆనాటి నుండి దానిలోకి ఎవరు రాలేని పరిస్థితి. ఎందుకంటే అది అక్రమ నిర్మాణం ప్రభుత్వ స్థలంలో కట్టారు దానికి ఎటువంటి అనుమతులు లేవు కాబట్టి . దానిలోకి కిరాయికి కూడా ఎవరు రాని పరిస్థితి ఉండేది. మరి ఏమి జరిగిందో ఏమో కానీ నేడు ఆ భవంతి ప్రారంభోత్సవం ఐ అనుమతులు లేని రెస్టారెంట్ నిర్మించడం జరిగింది. గత కొన్ని నెలలుగా దినపత్రికలలో ప్రచురిస్తున్నప్పటికీ ప్రచురించినప్పటి కీ అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలంలోనే కట్టారని కలెక్టర్ కి నివేదిక సమర్పించిన చుంచుపల్లి రెవెన్యూ అధికారులు. అవేమీ మాకు పట్టనట్టు దాని యజమాని నిర్మాణాన్ని ఇంకా మెరుగులు దిద్దుతూ వేగవంతం చేస్తున్నాడు. ఇదేమి కండ్లకు కనిపించనట్లు పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ స్థలమని తేల్చిన రెవెన్యూ అధికారులు మరి ప్రభుత్వ స్థలాన్ని ఎప్పుడు స్వాధీన పరుచుకుంటారు అని ఎదురు చూస్తున్నా ప్రజలు. ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడం అని తేల్చిన అధికారులు స్థలాన్ని ఎందుకు స్వాధీనపరచకోవడం లేదు. అంటున్న స్థానికులు. అప్పుడు ప్రభుత్వ స్థలము అయినప్పుడు ఇప్పుడు ఎలా వారి సొంతమవు తుంది అనుకుంటున్న ప్రజలు. చిన్న ప్రభుత్వ స్థలంలో ఎవరైనా నిరుపేదలు వేసుకుంటే ఆగమేఘాలమీద వచ్చి హడావిడి చేసే అధికారులు నేడు నేషనల్ హైవే రోడ్డు ఆనుకొని ఎంతో విలువైన స్థలం కబ్జా చేసి భవంతిని నిర్మించి దానిలోకి ప్రవేశిస్తున్నప్పటికీ అధికారులు అడ్డు చెప్పకపోవడం ఏంటో అర్థం కాని పరిస్థితి. అప్పుడు దానికి ఏమీ లేక ఆనాటి సెక్రటరీ ఎటువంటి అనుమతులు వారికి ఇవ్వలేదు మరి ఇప్పుడు ఏమైనా వారికి స్పెషల్ గా ప్రభుత్వ స్థలంలో కట్టుకున్నారు కదా అని ఏమైనా అనుమతులు ఇచ్చారా తెలియాల్సి ఉంది. మరి ఇలా ప్రభుత్వ స్థలాలు ఎవరికి వచ్చినట్టు నచ్చినట్టు వారు కట్టుకుంటే పర్వాలేదా ఉన్నవారు కట్టుకుంటేనే అధికారులు ఏమనరా..లేక ఎవరైనా ప్రభుత్వ స్థలాలలో కట్టుకోవచ్చా అధికారులు తెలియజేస్తే బావుంటది అంటున్న ప్రజలు. ఏది ఏమైనా అప్పటికి ఆ స్థలం ప్రభుత్వ స్థలం అని పంచాయతీ అధికారులకు రెవెన్యూ అధికారులకు అందరికీ తెలుసు అదే కలెక్టర్ గారికి కూడా నివేదిక అందజేశారు. ఈ ప్రజా పాలనలో పరిపాలన కొనసాగుతుందా అనే అనుమానాన్ని వ్యక్తం చేస్తున్న ప్రజలు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ అధికారులు స్పందించి ఆ ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాల్సింది కోరుతున్న ప్రజలు.

## ప్రైవేటు డయాగ్నస్టిక్ సెంటర్స్ స్కానింగ్ ఎక్సరే రక్త పరీక్షల ఫీజుల నియంత్రణ సమావేశం.

- సమావేశం నిర్వహించిన డీఎంహెచ్వో భాస్కర్ నాయక్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చి 04,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎల్ భాస్కర్ అధ్యక్షతన మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం కొత్తగూడెం నందు వివిధ రకాల రక్త పరీక్షలు, స్కానింగ్లు,ఎక్రే లకు సంబంధించిన ఫీజులను నియంత్రించుటకు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సమావేశం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాల్లో నడుస్తున్న ప్రైవేట్ దయాగ్నస్టిక్ సెంటర్లలో రక్త పరీక్షలకు,అల్ట్రా సౌండ్ స్కాన్ ఎక్సరే లకు తీసుకుంటున్న ఫీజులను నియంత్రణ చేయుట గూర్చి చర్చ జరిగినది జిల్లాల్లో ఒకే విధమైన రేటులను ఉండే విధంగా నిర్ణయించడం జరిగినది గతంలో తీసుకుంటున్న రేటుల లపై సుమారు 20 శాతం మేర తగ్గించడం జరిగినది. ఈ సమావేశానికి ఐఎంఏ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ సిహెచ్ కృష్ణ ప్రసాద్,సెక్రెటరీ డాక్టర్ ముక్కన్టేశ్వరరావు, డాక్టర్ ప్రవీణ్ కోశాధికారి , ప్రభుత్వ వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ పేథాలజీ డాక్టర్ తిరుపతి, డాక్టర్ రత్నకుమారి బయో కెమిస్ట్రీ ప్రైవేట్ దయాగ్నస్టిక్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని నూతనంగా నిర్ణయించిన ధరలకు ఆమోదం తెలిపారు
ఈ సమావేశంలో ఎండి ఫయాజుద్దీన్ డిప్యూటీ డెమో ఇతర సభ్యులు పాల్గొన్నారు

## నా భర్త తప్పిపోయినాడు ఆచూకీ తెలిసినవారు దయచేసి తెలియజేయగలరు.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 4.** యాదాద్రి భువనగిరి జిల్లా పోచపల్లి మండల.
పరిధిలోని పెద్దగూడెం గ్రామ%శీ% నివాసి,ఒంటెద్దు అచ్చయ్య వయసు 60 సంవత్సరాలు,ఆదివారం తెల్లవారుజామున 5 గంటలకు తప్పిపోయినాడని మీడియాతో వాళ్ల భార్య ఒంటెద్దు అండాలు మాట్లాడుతూ.
తప్పిపోయిన విషయాన్ని పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చినామని,గత రెండు రోజుల నుండి భువనగిరి పట్టణం మరియు వలిగొండ మండలం ఆయన కోసం వెతుకుతున్నామని దయచేసి ఇతని ఆచూకీ తెలిసినవారు వెంటనే ఫోన్ నెంబర్ 98266797125/ 9 6 7 6 5 5 7 0 72. కు తెలియజేయగలరని తెలియచేసిన వారికి పారితోషకం ఇస్తామని మీడియాతో కుటుంబ సభ్యులు భార్య ఒంటెద్దు అండాలు, ఎల్లమ్మ కుమారుడు భరత్, కూతురు అఖిల బంధుమిత్రులు మీడియా ద్వారా తెలియజేసినారు.

## ఇర్పా సుష్మారాణి ని సన్మానించిన జిఎం షాలేం రాజు.



- అథ్లెటిక్స్ టోర్నమెంట్ లో అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన ఇర్పా సుష్మారాణిని
- సన్మానించిన కొత్తగూడెం ఏరియా జిఎం షాలేం రాజు

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 04:**కోల్ ఇండియా లిమిటెడ్ ఇంటర్ కంపెనీ అథ్లెటిక్స్ టోర్నమెంట్ కార్పొరేట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ అథ్లెటిక్స్ టోర్నమెంట్ నందు కొత్తగూడెం ఏరియా నుండి పోటీలకు హాజరై అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన ఇర్పా సుష్మారాణి ని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు వారి జిఎం చాంబర్ నందు శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ ఇర్పా సుష్మారాణి కంపెనీ లెవెల్ టోర్నమెంట్ కు కొత్తగూడెం ఏరియా నుండి పాల్గొని లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్, 4%శ%100 పరుగు పందెం లలో మూడు సిల్వర్ బహుమతులను గెలుపొందారని అలాగే 100 మీటర్ల పరుగు పందెం నందు కాంస్య పథకం గెలుపొందడం జరిగిందన్నారు. కంపెనీ లెవెల్ క్రీడా పోటీలలో మన సింగరేణి క్రీడా ఉద్యోగులు పాల్గొని కంపెనీ పేరు తెచ్చేలా ఆడి గెలిచి వచ్చిన ప్రతి ఒక్కరికి మరి ముఖ్యంగా కొత్తగూడెం ఏరియాలో నుండి ఇర్పా సుష్మారాణి పాల్గొని పథకాలు సంపాదించినందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇతర క్రీడా ఉద్యోగులను అభినందనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో కంపెనీ లెవెల్ జరుగు క్రీడలలో పాల్గొని కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి కంపెనీ ఖ్యాతిని పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎంతో పాటు ఎస్ ఓ టు జి ఎం జీవీ కోటిరెడ్డి, డీజిఎం (పర్సనల్) బి. శివకేశవరావు, ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి తౌర్య, ఎస్టేట్స్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్, కొత్తగూడెం ఏరియా స్పోర్ట్స్ మెంబర్ సిహెచ్ సాగర్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## మంగాపురం గ్రామంలో సిపిఐ రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం



**సీకే న్యూస్ వేములపల్లి మార్చి 4:** వేములపల్లి మండలం మంగాపురం గ్రామంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సభ్యత్వాన్ని నమోదు చేసి తదనంతరం గ్రామ కమిటీ వేయడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు జిల్లా యాదగిరి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పత్తి రైతులు పత్తిని సాగు చేయడంతో ఈ సంవత్సరం వాతావరణం పరిస్థితుల వల్ల రైతులు అనుకున్నంత దిగుబడి రాకపోవడం వలన పెట్టిన పెట్టుబడి రాలేదని వారన్నారు రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమా వెంటనే పథకం ఏర్పాటు చేసి రైతులు నష్టపోయే పరిస్థితి రాకుండా చూడాలని వారన్నారు. అదేవిదంగా కేంద్రం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన సవరించి పంటల భీమా పథకాన్ని బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం కాకుండా కేంద్ర ప్రభుత్వం తీసుకోవడం వలన రైతులకు న్యాయం జరుగుతుందని వారు అన్నారు ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ వర్తింపజేయాలని రైతు భరోసా నిధులను రైతుల పంట వేసే ముందే వారి ఖాతాల్లో జమ చేయాలని వారన్నారు ఇప్పటికి పూర్తిస్థాయిలో నేటికీ రైతు రుణమాఫీ గాని రైతు భరోసా గాని అమలు చేయకపోవడం వలన రైతులు ఆందోళన కు గురవుతున్నారని వారు అన్నారు ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినటువంటి ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని వారన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మద్దిరాల రంగారెడ్డి రైతు సంఘం నాయకులు మద్దిరాల వెంకట్ రెడ్డి శోభ సాయిని మున్నయ్య ఈ వెంకటేష్ కాశనబోయిన సత్యం గుండెబోయిన వెంకన్న ఈ సైదమ్మ కోడి రెక్క ప్రశాంత తదితరులు పాల్గొన్నారు

# రూ.5.20 కోట్ల గంజాయి కాల్చివేత..




**1040 కేజీల గంజాయిని దాహనం.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 04,** ఉమ్మడి ఖమ్మం జి ల్లాలోని ఐదు పోలీస్ స్టేషన్లలో 30 కేసుల్లో పట్టుకున్న 1040 కేజీల గంజాయిని మంగళవారం కాల్చివేశారు. ఖమ్మం జి ల్లా తల్లేడ మండలం గోపాల్‌రావుపేట గ్రామంలో ప్రభుత్వ అమోదాం పొందిన ఏ డబ్ల్యు ఎం కన్సటింగ్ లిమిటెడ్‌లో గంజాయిని దాహనం చేశారు. ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి అదేశాలతో అశ్వరావుపేట, పాల్వంచ, కొత్తగూడెం, మణుగూరు, యెల్లేందు, భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలోని రూ. 5.20 కోట్ల విలువ చేసే గంజాయిని ద%-%హనం చేశారు.

## ఎన్నిక ఏదైనా.. విజయం మాత్రం భారతీయ జనతా పార్టీదే

- ఉమ్మడి కరీంనగర్- మెదక్-అదిలాబాద్-నిజామాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ గెలిచిన మల్కా కొమురయ్య
- మండల అధ్యక్షురాలు రోళ్ళు రాధిక ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు
- భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు కంచుకోట కుమ్మరి మహేష్



**సి కే న్యూస్ షాద్ నగర్ :మార్చ్ 4:**కేశంపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ టీచర్స్ ఎమ్మెల్సీ గెలుపు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ టీచర్స్ ఎమ్మెల్సీగా గెలుపొందిన మల్కా కొమురయ్య గారికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నిక ఏదైనా సరే భారతీయ జనతా పార్టీ విజయం సాధించడం ఖాయం.
10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంపై ,14 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం పైన నమ్మకం కోల్పోయిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు. భారతీయ జనతా పార్టీ వైపు మొగ్గుచూపుతున్నారు. దానికి నిదర్శనం ఉమ్మడి జిల్లాల అభ్యర్థి కొమురయ్య గెలుపే సాక్షంగా భావిస్తూ, ఈ గెలుపు భారతీయ జనతా కార్యకర్తలు పడిన కష్టం. తెలంగాణ లోని టీచర్స్ హక్కుల కోసం మల్కా కొమురయ్య కష్టపడతారని రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు కంచుకోట కుమ్మరి మహేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ,రోళ్ళ రఘురాం గౌడ్,కుమ్మరినర్సింలు, తట్టేపల్లి నరసింహ, మధుసూధన్ గౌడ్ ,యుగంధర్ ,పద్మకృష్ణయ్య, ఉడతా హరికృష్ణ, విట్టల్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు కురుమయ్య ,
రమేష్,124 భూత్ అధ్యక్షులు చాకలి మహేందర్,,శివ,మరియు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## గోశాలకు పశు దాణా(కుట్టి) వితరణ

**నవదుర్గ కంపెనీ మేనేజర్ బొలారాం 13000 వేల దాణా అందజేత**



**సి కే న్యూస్ షాద్ నగర్ :మార్చ్ 4:**షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ఆవరణలోని శ్రీకృష్ణ గోశాలకు మంగళవారం దాతలు పశు దాణా(కుట్టి) వితరణ చేశారు. మోతీ ఘనపూర్ లోని నవదుర్గ కంపెనీ మేనేజర్ బొలారాం 13000 వేల విలువగల దానాను మంగళవారం గోవులకు అందజేశారు. ఈ సందర్భంగా గోశాల నిర్వాహకులు శ్రీశైలం గౌడ్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ ఆంజనేయస్వామి ఆశీస్సులు వారికి ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమం లో సింగ పాగా లక్ష్మయ్య మాజీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి 24వ వార్షికోత్సవ కళ్యాణం.

- స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన వారు వాకిటి కొండల్ రెడ్డి లక్ష్మి దంపతులు.
- అన్నదానం ఏర్పాటు చేసిన వారు కొడితల అలివేలు అశోకు గుప్తా కుటుంబ సభ్యులు.
- పెద్ద ఎత్తున హాజరైన భక్తులు



**సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 04.**
వలిగొండ మండల పరిధిలోని ముద్దాపురం గ్రామంలో గల శ్రీ ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి కల్యాణాన్ని వేద పండితుల మంత్రోచ్చరణ మధ్య అంగరంగ వైభవంగా జరిగింది పండితుల ఆశీర్వచనాలు సన్నాయి వాయిద్యాల నడుమ అర్చక బృందం కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అర్చకులు మీడియాతో మాట్లాడుతూ కలియుగంలో ప్రతి మానవుడు ఎలాంటి పూజా కార్యక్రమాలు చేసిన భగవంతుని నామ స్మరణంతో చేయాలని కోరినారు,
కళ్యాణోత్సవానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, శ్రీ మత్స్యగిరిగుట్ట ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు,
ఈ సందర్భంగా కల్యాణోత్సవ విగ్రహాలకు ఆలయ కమిటీ చైర్మన్ వాకిటి కొండల్ రెడ్డి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు, కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు గోవింద నామ స్మరణతో ఆలయం మార్మోగింది, అనంతరం కొడితాల అలివేలు అశోక్ గుప్తా దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర ఏర్పాటు చేసినారు, గ్రామ యువకుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సామ రాంరెడ్డి, పులిపలుపుల రాములు గౌడ్,ఆలయ కమిటీ వైస్ చైర్మన్ సామ నర్సిరెడ్డి ధర్మకర్తలు వాకిటి గంగిరెడ్డి వాకిటి శ్రీనివాస్ రెడ్డి వాకిటి వెంకట్ రెడ్డి గుంటోజు యాదాచారి సామ నవీన్ రెడ్డి పిన్నింటి ధర్మారెడ్డి మాద సోమయ్య గౌడ్ ఆవుల అనిల్ యాదవ్ మీసాల కృష్ణ నాయకులు పులిపల్పుల రాములు గౌడ్ నరసింహ గ్రామ ప్రజలు యువకులు అర్చకులు భక్తులు పాల్గొన్నారు,

# స్వయం సహాయక సంఘాల ద్వారా పెట్రోల్ బంకుల నిర్వహణ..

- మారుమూల గ్రామాలలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందాలి..
- గ్రామాల్లో ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలి..
- సదరం శిబిరాల్లో అన్ని సదుపాయాలు కల్పించాలి..
- పెండింగ్ ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి...
- అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 04,** జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం నుండి జిల్లాలోని ఆర్డీవోలు, జడ్పీ సీఈవో, తాసిల్దార్లు, నీటిపారుదల శాఖ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు మరియు ఏటీఎం లతో స్వయం సహాయక బృందాల ద్వారా పెట్రోల్ బంకు నిర్వహణ, యు డి ఐ డి సదరం, పెండింగ్ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, వేసవి ముందస్తు జాగ్రత్తలు , పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిశీలన మరియు త్రాగునీటి సమస్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ.. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని మరియు వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు బ్యాంకు ద్వారా రుణాలు ఇచ్చి ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో మహిళలు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసుకు నేందుకు అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ పెట్రోల్ బంక్ స్థాపన కొరకు జిల్లాలో రహదారి పక్కన 10 కుంటల ప్రభుత్వ స్థలాన్ని గుర్తించవలసిందిగా అధికారులను ఆదేశించారు. సదరం శిబిరాలలో వైకల్య నిర్ధారణ కోసం వచ్చేవారికి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. సదరం సేవలను సులభతరం చేస్తూ ఇటీవల కొత్తగా యూనిక్ డిజేబులిటీ ఐడి ( యు డి ఐ డి ) పోర్టల్ ప్రవేశపెట్టిన నేపథ్యంలో సదరం సర్టిఫికెట్ల కోసం ఇకనుండి యు డి ఐ డి పోర్టల్ ద్వారానే దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. దరఖాస్తుదారులు సదరం శిబిరానికి ఎప్పుడు హాజరు కావాలనేది ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందుతుందని ఆయన తెలిపారు. దరఖాస్తు సమయంలో అక్షర దోషాలు, ఇతర తప్పులు కు ఆస్కారం లేకుండా మీసేవ నిర్వాహకులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఇప్పటి వరకు ఐదు రకాల కేటగిరీల దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండేదని కొత్తగా రూపొందించిన యు డి ఐ డి పోటల్లో 21 రకాల కేటగిరీలను చేర్చారని కలెక్టర్ వెల్లడించారు. సదరం సర్టిఫికెట్లను స్మార్ట్ కార్డు రూపంలో పోస్టల్ శాఖ ద్వారా ఇంటికి పంపిస్తారని ఆయన తెలిపారు.

రానున్న వేసవి కాలంలో ఎండల తీవ్రత మరియు వడగాలను అధికంగా నమోదు అయ్యే అవకాశం ఉన్నందున త్రాగునీటి ఎద్దడి రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మారుమూల గ్రామాల్లోని ప్రతి ఇంటికి త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నీటి సరఫరా లో తలెత్తే సమస్యలను త్వరితగతిన పరిష్కరించి అంతరాయం లేకుండా నీటి సరఫరా అందించాలన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటి ఆవరణ లో ఇంకుడు గుంతలు నిర్మించేలా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

శిధిలావస్థలో ఉన్న పాఠశాలలను గుర్తించి నివేదికలను త్వరితగతిన అందించాలని అధికారులను ఆదేశించారు. శిధిలావస్థలో ఉన్న తరగతి గదులను కూల్చి వేసవి సెలవులు నాటికి పనులు ప్రారంభించి సెలవులు అనంతరం పాఠశాలల ప్రారంభం నాటికి నూతన భవనాలను నిర్మిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో సీడ్ బ్యాంక్ లను నిర్వహించాలని, విద్యార్థులకు విత్తనాల సేకరణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఇప్ప,కరక్కాయ ముష్టి, సుబాబులు ఏ పాఠశాలలో అధికంగా విత్తనాలను సేకరిస్తారో వారికి ప్రోత్సాహక బహుమతులు ఉంటాయని కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో ధరణి మాడ్యూల్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్ లో లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అన్ని దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్ దరఖాస్తులు ఏ కారణం తోటి పరిష్కరించలేదో ఈ సమాచారాన్ని పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు. పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేయాలని కలెక్టర్ అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు, కలెక్టర్ విద్యా చందన, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, ఆర్ ఎం ఓ రమేష్, మిషన్ భగీరథ ఈ ఈ లు నలిని, తిరుమలేష్, డి ఎల్ పి ఓ భద్రాచలం సుధీర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ షర్ఫుద్దీన్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 04,** వివిధ అవసరాల కోసం తాసిల్దార్ కార్యాలయానికి వచ్చే సందర్శకులకు వేసవి తాపం నుంచి సేద తీరెందుకుగాను మణుగూరు తాసిల్దార్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రారంభించారు. మంగళవారం మణుగూరు పర్యటనలో భాగంగా మణుగూరు తాసిల్దారు కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రము ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో వడగాలలో తీవ్రత అధికంగా ఉంటుందని, వృద్ధులు మరియు పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తాసిల్దార్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కా . రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న)9వ వర్ధంతి సభ పోస్టర్ల ఆవిష్కరణ

- ఈనెల 9న, ఖమ్మం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో
- జరిగే వర్ధంతి సభ ను జయప్రదం చేయండి



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,మార్చి 04,**కామ్రేడ్ రవన్న నిబద్ధత గల, నిర్మాణ దక్షతగల అంకితభావంగల, నమ్మిన రాజకీయ సైద్ధాంతిక విశ్వాసాలను అమలు చేసే గొప్ప విప్లవకారుడు. ప్రజాపంథా రాజకీయాల మార్గదర్శకులలో ఒకరు ఆయన మారిన సమాజ స్థితిని అర్థం చేసుకొని బోధించిన వ్యక్తి ఆవెలుగులోనే మంగళవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, ప్రజాపంథా నడుస్తున్నది ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవడానికి కృషి చేస్తున్నదనీ, ఇల్లందు పట్టణ కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి అన్నారు.

ఇల్లందు చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ భవనంలో ఈరోజు సిపిఐఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రవన్న వర్ధంతికి ముద్రించిన ప్రచార వాల్పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ

కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) రెండు తెలుగు రాష్ట్రాల విప్లవోద్యమ నాయకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సిపిఐ ఎంఎల్ ప్రజాపంతా ఆ తర్వాత నీడమొక్రసి పార్టీకి దాదాపు రెండున్నర దశాబ్దాలకు పైగా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశాడు కేంద్ర కమిటీ నాయకునిగా ఉన్నాడు ఖమ్మం వరంగల్ పశ్చిమగోదావరి ఏజెన్సీ ఉద్యమానికి దశాబ్ద కాలం పునాదులు వేస్తూ తీవ్ర కృషి కొనసాగించారు ఆనాడు పార్టీకి తనకు అప్పగించిన ఏజెన్సీ ప్రతిఘటన దళాల రక్షణకు వాటిని నిలబెట్టుటకు శత్రువు దాడులను ఎదుర్కొని దళాలను ఉద్యమాన్ని నిలబెట్టడానికి తన జీవితాన్నంత రంగరించి కృషి చేశాడు అలానే మైదాన ప్రాంత ఉద్యమం ఉండదండలు లేకుండా ఏజెన్సీ ఉద్యమం నిలబడదని విశ్వసించి మైదాన ప్రాంత ఉద్యమ నిర్మాణానికి తీవ్ర కృషి చేశాడు. 1969 లో డిగ్రీ ని వదిలివేసి కామ్రేడ్ బత్తుల వెంకటేశ్వర్ రావు తో పని చేస్తూ ఆ తరువాత 70 72 ప్రాంతంలో రహస్య జీవితంలోకి వెళ్ళాడు 50 సంవత్సరాల పాటు రహస్య జీవితం గడుపుతూనే పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో 2016న మార్చి 9 బ్రెయిన్ స్ట్రోక్ తో గురై అమృత అయ్యాడు నిజాంబాద్ నుంచి తూర్పుగోదావరి దాకా ఏజెన్సీ మైదాన ఉద్యమంలో ఆయన చేసిన కృషి పట్టుదల మెలకువగా ఉద్యమాన్ని నిలబెట్టడంలో ఓపికతో కూడిన కృషి ఎంతో విలువైనదనీ కొనియాడారు. ఈనెల 9న ఖమ్మం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో రవన్న వర్ధంతి సభకు కదలి రావాలని విప్లవ అభిమానులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు కొత్తపల్లి రఘు నరేష్ బాలు,చందర్ సదా బాలాజీ సంజీవ్ రాకం రవి, చీమల లక్ష్మీనారాయణ, కొరస వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# డైలీ వేస్ కార్మికుల వేతనాల తగ్గింపును నిరసిస్తూ 12 నుండి సమ్మె.

ఐటిడిఏ పిఓ కి సమ్మె నోటీస్ అందించిన సిఐటియు....!



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 04,**హాస్టల్ డైలీ వేస్ కార్మికుల వేతనాలను తగ్గిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 64 ని రద్దు చేస్తూ కార్మికుల వేతనాలు యధావిధిగా కొనసాగించాలని లేనిపక్షం లో ఈ నెల 12 నుండి సమ్మె బాట పడతామని సిఐటియు జిల్లా అధ్యక్షులు కలగాని బ్రహ్మాచారి హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ఐటీడీఏ పిఓ బి రాహుల్ కి సమ్మె నోటీస్ ని అందించారు. ఈ సందర్భంగా బ్రహ్మాచారి మాట్లాడుతూ కార్మికుల పొట్ట కొట్టే జీవో నెంబర్ 64 వెంటనే రద్దు చేయాలని ఇప్పటి వరకు ఇస్తున్న వేతనాల సర్క్యులర్ ప్రకారంగానే కార్మికులకు యధావిధిగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 64 ఉన్నాయి రద్దు చేయాలని కోరుతూ గత మూడు నెలలుగా అనేక రూపాలలో డైలీ వెజ్ కార్మికులు పోరాటాలు నిర్వహిస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. కార్మికులకు కీడు చేసే జీవో నెంబర్ 64 ని అమలు చేస్తే 26 వేల రూపాయల వేతనం కాస్త 11700 కి తగ్గిపోతుందని 11 వేల తో కార్మికుడు ఎలా బతకాలని ఆయన ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు కార్మికుల వేతనాలు పెంచాలని తప్ప ఇటువంటి అడ్డగోలు జీవోలతో వేతనాలు తగ్గించడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికే ఈ సమస్యపై ఉమ్మడి జిల్లాల కలెక్టర్లతో పాటు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి ముఖ్యమంత్రి కార్యాలయానికి గిరిజన శాఖ కమిషనర్ కార్యాలయానికి అనేకమార్లు దరఖాస్తులు పంపామని కార్మికుల సమస్యలపై ఇప్పటివరకు ఎటువంటి నిర్ణయం ప్రభుత్వాలు తీసుకొని నేపథ్యంలో ఈ నెల 12 నుండి తప్పని పరిస్థితులలో నిర్వాదిక సమ్మెకు దిగుతున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డైలీ వెజ్ వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి వీరల్లాల్ జిల్లా కమిటీ సభ్యులు రామారావు తదితరులు పాల్గొన్నారు

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.


జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 04,** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మణుగూరు ప్రభుత్వాసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలో కలియ తిరుగుతూ జనరల్ వార్డు, ఇన్ పేషెంట్ వార్డ్, ల్యాబ్, స్కానింగ్, డయాలసిస్ యూనిట్ లను పరిశీలించి రోగులతో మాట్లాడారు. రోగులతో మాట్లాడుతూ వైద్య సరిగ్గా అందుతున్నాయా, మందులు ఇస్తున్నారా, వైద్యులు అందుబాటులో ఉంటున్నారా, ఎన్ని రోజుల నుండి ఆసుపత్రిలో ఉంటున్నారు లాంటి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి పేదవారు వస్తారని, వారికి మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారని, వీటిని ప్రజలు ఉపయోగించుకునేలా చూడాలన్నారు. ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి ఆర్థికంగా నష్టపోకుండా అవగాహన కల్పించాలని అన్నారు. ఆసుపత్రిలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గైనకాలజిస్ట్ డాక్టర్ అజంతా తో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు పోషక ఆహార గురించి అవగాహన కల్పించాలన్నారు. ఆసుపత్రిలో రానున్న వర్షాకాలంలో స్లాబ్ లీకేజ్ లేకుండా చేయవలసిన మరమత్తుల వివరాలను నివేదికలు సమర్పించాలని ఆసుపత్రి సూపర్డెంట్ ను ఆదేశించారు. ఆస్పత్రిలో బ్లడ్ స్టోరేజ్ ని అందుబాటు లోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో డయాలసిస్ కోసం వచ్చే రోగులు అందరికీ సేవలు అందించాలని, డయాలసిస్ సేవల కోసం వచ్చే వారిని నిరీక్షించకుండా త్వరితగతిన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందితో ఆస్పత్రికి కావలసిన వసతులు మరియు ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రక్త పరీక్ష కేంద్రం మరియు స్కానింగ్ కేంద్రంలో కావలసిన యంత్ర పరికరాల కోసం నివేదికలు సమర్పించాలని, వాటిని త్వరలోనే మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు.

ఈ పరిస్థితిలో కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపర్డెంట్ సునీల్, ఆర్ఎంవో గౌరీ ప్రసాద్, డ్యూటీ డాక్టర్లు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# పివి కాలనీలో శ్రీ వేంకటేశ్వర స్వామి దశమ బ్రహ్మోత్సవాలు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 04,**మణుగూరు సింగరేణి ఏరియా శ్రీ వెంకటేశ్వర స్వామి దశమ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం నాడు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్వామి వారికి సుప్రభాత సేవ, సేవాకాలము, శాంతి మంత్రపారము, శాత్తుమూర్తే, శ్రీ సుదర్శహోమము, నిత్యహవనము, మహాపూర్ణాహుతి, చక్రస్నానము, తీర్ధప్రసాదగోష్టి, తదీయారాధన మరియు మధ్యన్నాము 12 గంటలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రాంచందర్ సుమతి రాంచందర్ దంపతులు హాజరై స్వామివారి బ్రహ్మోత్సవ కళ్యాణోత్సవ కార్యక్రమములో పాల్గొన్నారు. వీరితో పాటు టి. లక్ష్మీపతి గౌడ్ దంపతులు మరియు ఆర్ శ్రీనివాస్ దంపతులు పాల్గొన్నారు. వేద మంత్రోచ్చారణల నడుమ నిర్వహించిన స్వామివారి కళ్యాణోత్సవ కార్యక్రమానికి భక్తజనం పోటెత్తారు ఆలయ ప్రాంగణమంతా గోవింద నామాలతో మారుమోగింది. గ్రామ కళ్యాణార్థం, లోకకల్యాణార్థం భక్తుల యదోచిత సహాయ సహకారాలతో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మేళతాళాలతో, సన్నాయి ధ్వనులు, నృత్యాలు వేద మంత్రోచ్చారణల నడుమ నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి పారవశ్యంతో పులకరించి పోయారు. అనంతరం ఆలయ కమిటీ వారు అందించిన తీర్థప్రసాద వితరణ భక్తులు స్వీకరించారు. స్వామి వారి బ్రహ్మోత్సవ ప్రత్యేక పూజలో డాక్టర్ శేషగిరి రావు దంపతులు పాటు మరి కొంతమంది దంపతులు హాజరై కళ్యాణోత్సవ కార్యక్రమమును అత్యంత శోభాయమానంగా కమనీయంగా రమణీయంగా జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, శ్రీవారి భక్తులు పాల్గొన్నారు

# విద్యతోనే జ్ఞాన సముపార్జన.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 04,** విద్య తో జ్ఞాన సముపార్జన చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి మంగళవారం సింగరేణి ఉమెన్స్ జూనియర్ హాస్టల్ రామవరంలో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇంటర్ పరీక్షలు జరగబోతున్న తరుణంలో విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, సీనియర్ న్యాయవాది మెందు రాజమల్లు, కృష్ణవేణి పాల్గొన్నారు.

## వసతి గృహాలను ఆకస్మిక తనికి నిర్వహించిన న్యాయ మూర్తి జి.భానుమతి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 04,
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి మంగళవారం చంద్రుగొండ మండలం లోని మూడు వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కస్తూర్బా గాంధీ బాలికల వసతిగృహము, గిరిజన బాలికల వసతిగృహము, ఎస్సీ బాలుర వసతి గృహములను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సదుపాయాలు కల్పించాలని వార్డెన్స్ కు ఆదేశించారు. ఈ సందర్భంగ వసతి గృహం లోని తరగతి గదులు, కిచెన్ రూం, స్టోర్ రూమ్ లను న్యాయమూర్తి పరిశీలించారు. కస్తూర్బా గాంధీ మరియు గిరిజన బాలికల వసతి గృహంలో పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హాస్టల్ ప్రిన్సిపాల్ మరియు వార్డెన్ ను ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహార మెనూ ను పరిశీలించి నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని హాస్టల్ వార్డెన్ కు తెలిపారు. ఎస్సీ బాలుర వసతి గృహంలో నిత్యవసర సరుకులు లేకపోవడం, పనిచేయని ఫ్యాన్,లైట్స్, ఆహారపు మెనును, సమయపాలన పాటించని హాస్టల్ వార్డెన్ పట్ల న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేసారు. న్యాయమూర్తి తో పాటు డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు తనిఖీ లో పాల్గొన్నారు.

## రైతు భరోసాను వెంటనే అందించి రైతులను ఆదుకోవాలి ...

బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, జీ జే ఆర్ రాష్ట్ర యూత్ నాయకులు కీసరి కిరణ్ రెడ్డి .



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 4.
మీడియాతో మాట్లాడుతూ పెట్టుబడి సాయం కింద రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు రెండు విడతల్లో ఇస్తామని గత ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా,ఇప్పటికీ అమలు చేయకపోవడం దారుణమని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,జిజేఆర్ రాష్ట్ర యూత్ నాయకులు కీసరి కిరణ్ రెడ్డి, వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీకి విరుద్ధంగా ఎకరానికి రూ.12 వేలు మాత్రమే రెండు విడతల్లో ఇస్తామని అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత ప్రకటించిందని అన్నారు. ఈ మేరకు రైతు భరోసాను గత జనవరి 26 తేదీన మొదటి విడత డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పిందన్నారు. జనవరి 26వ తేదీ దాటి మార్చి మూడో తేదీ వచ్చినా.. ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో రైతు భరోసా డబ్బులు జమ చేయలేదని ఆరోపించారు. పెట్టుబడి సహాయం కింద అందించే ఈ డబ్బులు అందక ఎంతో మంది నిరుపేద రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతు భరోసా నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు.

## సమాజంలో గౌరవప్రదంగ జీవించాలి.

● జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 04,
సమాజంలో ట్రాన్స్ జెండర్స్, సెక్స్ వర్కర్స్ గౌరవప్రదంగ జీవించాలని వారి హక్కులు, సంరక్షణ కోసం ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నాయని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. మహిళల రక్షణకు అనేక చట్టాలు ఉన్నాయని వివిధ పరిస్థితిల కారణంగ సెక్స్ వర్కర్ గ మారిన మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగ ఉండాలని తెలిపారు,వారి పట్ల ఎవరు వీక్ష చూపరాదని అన్నారు. ఈ సందర్భంగ ట్రాన్స్ జెండర్, సెక్స్ వర్కర్స్ కు ఉన్న సమస్యలను న్యాయమూర్తి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం తదనంతరం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు కొత్తగూడెం ఉన్న ట్రాంజెండర్స్ ,సెక్స్ వర్కర్స్ కు ఉచిత బియ్య%శీ% ను మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సమక్షంలో పంపిణీ చేశారు. పంపిణీ అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతినెల ట్రాన్స్ జెండర్, సెక్స్ వర్కర్స్ కు ఉచిత బియ్యాన్ని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతినెల పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని సెక్యూర్ ఎన్జీవో ప్రాజెక్ట్ మేనేజర్ రాజేంద్రప్రసాద్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు, సెక్యూరిఎన్జీవో రాజేంద్రప్రసాద్, పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు ఎవరు కబ్జా చేయకుండా రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండాలి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 04, భద్రాచలంలో ప్రభుత్వానికి సంబంధించిన ఖాళీగా ఉన్న భూములు రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎవరు కబ్జా చేసుకోకుండా పరిరక్షించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత రెవెన్యూ అధికారులకు సూచించారు.
మంగళవారం చర్ల మండలంలో అధికారిక పనులలో పాల్గొని తిరిగి కొత్తగూడెం వెళుతూ భద్రాచలం అయ్యప్ప స్వామి దేవస్థానం పక్కన ఉన్న ఖాళీ స్థలమును ఆయన రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ భూమి పరిధి ఎంతవరకు ఉన్నది దానికి సంబంధించిన వివరాలు రికార్డులో ఎంతవరకు నమోదయి ఉన్నది పూర్తి వివరాలు సేకరించాలని ఆర్డీవోకు సూచించారు. ఈ ఖాళీ స్థలంలో భవిష్యత్తులో ప్రజలకు ఉపయోగకరమైన నిర్మాణాలు చేపట్టడానికి వెసులుబాటు ఉంటుందని అందుకు తప్పనిసరిగా దాని వివరాలు పూర్తిస్థాయిలో సేకరించాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, తాసిల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ నరసింహారావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ టికెట్ నాగా సీతారాములు కు ఇవ్వాల్సిందే.



ఆయనకు టికెట్ ఇవ్వడం ద్వారానే సామాజిక న్యాయం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 04,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది దాటుతున్నా బీసీ లకు రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వకపోవడం పట్ల పలువురు పెదవి విరుస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ముఖ్యంగా కాంగ్రెస్ కార్యకర్తలకు సుపరిచితులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, 2018, 2023 కొత్తగూడెం అసెంబ్లీ ఎమ్మెల్యే, ఖమ్మం పార్లమెంట్ ఆస్పిరంట్, నాగా సీతారాములు కు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం ద్వారా యాదవులకు, బీసీ లకు
సామాజిక న్యాయం చేసినట్టు అవుతుందనే వాదన బలంగా వినిపిస్తుంది. ప్రత్యక్ష ఎన్నికల్లో ఓడిపోయిన వారికి టికెట్ ఇవ్వడం, వేరే పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఇప్పటికే పార్టీ శ్రేణుల్లో తీవ్ర వ్యతిరేకత కనపడుతుందని గత 35 సంవత్సరాలుగా పార్టీనే నమ్ముకుని జిల్లాలో కార్యకర్తలకు అండగా ఉంటూ అన్న అంటే నేనున్నా అంటూ తన ట్రస్ట్ ద్వారా ఆదుకుంటున్న నాగా సీతారాములు కు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఇవ్వాలనే డిమాండ్ పెరుగుతుంది. ఎమ్మెల్సీ నామినేషన్ ప్రక్రియ మొదలవుతున్న తరుణంలో అధిష్టానం నిర్ణయం ఎలా ఉండబోతుందోనన్న నిరీక్షణకు త్వరగా తెర వేసి నాగా సీతారాములుకు టికెట్ ఇవ్వాలని పలువురు సోషల్ మీడియా వేదికగా డిమాండ్ చేస్తున్నారు...

## భయం వద్దు.. ప్రశాంతంగా పరీక్షలు రాయండి..

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మరియు జీజేఆర్ రాష్ట్ర యువ నాయకులు కీసరి కిరణ్ రెడ్డి ..



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 4. మీడియాతో మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలను పొందాలని, ఇంటర్ విద్యార్థులకు సూచించారు. బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పరీక్షలు రాసే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం పరీక్షలు అంటే భయపడవలసిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. అధ్యాపకులు, తల్లిదండ్రులు పరీక్షల పేరుతో తమ పిల్లలపై ఒత్తిడి తేవద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా ప్రోత్సహించాలని కోరారు. సమయపాలన పాటిస్తూ, ఆందోళనకు గురి కాకుండా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలను పొందాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించి ఉన్నత చదువులు చదవాలని ఆయన మీడియా ద్వారా కోరారు..

## ఇంకా కళ్ళు తెరవని మున్సిపల్ అధికారులు.....





( సి కే న్యూస్)
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణం నందు కర్నూల్ రోడ్, డివైడర్ ప్రారంభం దగ్గర నందు మరో సారి జరిగిన రోడ్ ప్రమాదం రోడ్ డివైడర్ కు ఇరువైపుల లైట్లు వెలగకపోవడం వల్ల కనిపించని రోడ్డు
డివైడర్ కు నేరుగా వెళ్లి ఇండికా కారు ఈరోజు మరోసారి ప్రమాధానికి గురికావడం జరిగింది.
గతంలో కూడా ప్రమాదాలు జరిగితే మున్సిపల్ అధికారులకు వినతిపత్రాలు ఇచ్చిన కూడా ఈ రోడ్ డివైడర్లకు ఎటువంటి సూచికలు పెట్టని వైనం మరియు లైట్లను వెలగకపోవడన్ని పట్టించుకోని మున్సిపల్ అధికారులు
మరోసారి ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించి రోడ్ డివైడర్లకు తగిన సూచికలను ఏర్పాటు చేయాలని మరియు నిత్యం లైట్లు పడేలా చూడాలని మున్సిపల్ అధికారులను పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ జాతీయ అవార్డు గ్రహీత బాదేపల్లి సిద్ధార్థ జన్మదిన వేడుకలు



సి కే న్యూస్ షాద్ నగర్ :మార్చ్ 4ప్రజా సంఘాలు,జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో మాజీ ఎంపిటిసి,అంబేడ్కర్ జాతీయ అవార్డు గ్రహీత బాదేపల్లి సిద్ధార్థ యొక్క జన్మదిన వేడుకలను రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో ఘనంగా నిర్వహించారు. ప్రజా సేవలో అనునిత్యం పరితపిస్తూ, నేటి సమాజంలో చెరగని ముద్ర వేస్తున్న బాదేపల్లి సిద్ధార్థ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అలాగే ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని కోరారు.
ఇట్టి కార్యక్రమంలో టీజేఏసీ చైర్మన్ ఎం.జనార్ధన్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ టి.కరుణాకర్, గ్రంథాలయ కమిటీ వైస్ చైర్మన్ నక్క బాల్ రాజ్, సిఐటియు రాజు,అర్జునప్ప,టెలిఫోన్ వెంకటయ్య, తిరుమలయ్య,గొర్ల రాము,అనంతం తదితరులు బాదేపల్లి సిద్ధార్థ యొక్క జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ పరంజ్యోతి



మార్చ్ 05 ( సీ కే న్యూస్) చేగుంట
చేగుంట మండల్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు విద్యార్థులకు ఆల్ ది బెస్ట్..
ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమవుతున్న సందర్భంగా ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లకు లోను కాకుండా ఆత్మవిశ్వాసంతో ప్రశాంతంగా పరీక్షలు రాయాలని మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రముఖ సంఘ సేవకులు, కాంగ్రెస్ నాయకులు అయిత పరంజ్యోతి ఆకాంక్షించారు. మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం ఇంటర్ పరీక్షలు బాగా వ్రాసి మంచి మార్కులు సాధించి కన్న తల్లిదండ్రులకు, సొంత గ్రామనికి చదివిని కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, అయిత పరంజ్యోతి, అన్నారు.

## చించోడు గ్రామంలో సిసి కెమెరాలు ప్రారంభించిన షాద్ నగర్ ఏసిపి రంగస్వామి సార్.

గ్రామస్తులను అభినందించిన ఎసిపి సి ఐ విజయ్ కుమార్



సి కే న్యూస్ షాద్ నగర్ :మార్చ్ 4: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పోలీసు వారి సూచన మేరకు చించోడ్ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు.ఫరూక్ నగర్ మండలం, చించోడ్ గ్రామంలో సీసీ కెమెరాలు ను ఏసిపి రంగస్వామి ప్రారంభించారు.ఇట్టి ప్రారంభోత్సంలో పట్టణ సీఐ విజయ్ కుమార్ మరియు సిబ్బంది,స్థానిక నాయకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేయాలి అని అన్నారు.ఇప్పటికే చించోడ్ గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేదం నడుస్తున్నది.సీసీ కెమెరాల ఏర్పాటు విశయంలో చించోడే గ్రామంను ఇతర గ్రామాలు ఆదర్శంగా తీసుకోవాలని, గ్రామస్తులను యువకులను అభినందించారు.

# భయం వద్దు.. ప్రశాంతంగా పరీక్షలు రాయండి..

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ టేకులసోమవారం గ్రామం రేఖల ప్రభాకర్.



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 4. మీడియాతో మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలను పొందాలని, ఇంటర్ విద్యార్థులకు సూచించారు. బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పరీక్షలు రాసే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం పరీక్షలు అంటే భయపడవలసిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. అధ్యాపకులు, తల్లిదండ్రులు పరీక్షల పేరుతో తమ పిల్లలపై ఒత్తిడి తేవద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా ప్రోత్సహించాలని కోరారు. సమయపాలన పాటిస్తూ, ఆందోళనకు గురి కాకుండా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలను పొందాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించి ఉన్నత చదువులు చదవాలని ఆయన మీడియా ద్వారా కోరారు..



## శుభలేఖలు పంచేందుకు వెళ్తూ అనంత లోకాలకు.

**ప్రమాదవశాత్తు టిప్పర్ డి ఒకరు మృతి.**

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 4 వలిగొండ: శుభలేఖలు పంచేందుకు వెళ్తూ అనంత లోకాలకు కొడుకు పెళ్లి శుభలేఖలు ఇచ్చేందుకు వెళ్లి తండ్రి మృత్యువాత పడ్డ సంఘటన మంగళవారం జరిగింది. ఎస్ఐ యుగేందర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. వలిగొండ మండలం అరూరుకు చెందిన బోగారం వెంకయ్య తన బంధువు రాందాస్ తో కలిసి గొల్లెపల్లిలో శుభలేఖలు పంచేందుకు వెళ్లారు. నాగారం దుర్గమ్మ గుడి వద్ద టిప్పర్ ఢీ కొట్టడంతో వెంకయ్య మృతి చెందగా రాందాస్ కు గాయాలు అయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజా ఘన విజయం..

**ఓట్ల లెక్కింపు ముగిసేసరికి ఆలపాటి రాజాకి 82వేల 320 ఓట్ల మెజార్టీ**



గుంటూరు.. మార్చ్ 05 ( సికే న్యూస్) ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో కూటమి హవా స్పష్టమైంది. ఉమ్మడి కృష్ణా–గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘన విజయం సాధించారు. ఓట్ల లెక్కింపు ముగిసేసరికి ఆలపాటి రాజాకి 82 వేల 320 ఓట్ల మెజార్టీ వచ్చింది. మొత్తం 9 రౌండ్లలో లక్షా 45 వేల 57 ఓట్లు ఆలపాటి రాజా సాధించారు. పీడీఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావు 62 వేల 737 ఓట్లు సాధించారు. మొత్తం 2 లక్షల 41 వేల 491 ఓట్లు పోలయ్యాయి. అందులో 26 వేల 679 ఓట్లు చెల్లనివే ఉన్నాయి. చెల్లుబాటు అయిన ఓట్లలో 60 శాతం పైగా ఓట్లు ఆలపాటి రాజా సాధించారు. తొలి రౌండ్ నుంచి భారీ ఆధిక్యంతో: గుంటూరులోని ఏసీ కాలేజీలో సోమవారం ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. బ్యాలెట్ పద్ధతి కావడంతో పాటు బరిలో 25 మంది ఉండడంతో లెక్కింపునకు ఎక్కువ టైమ్ పట్టింది. ఆలపాటి రాజేంద్రప్రసాద్ తొలి రౌండ్ నుంచి భారీ ఆధిక్యంతో కొనసాగారు. ప్రత్యర్థుల్లో సిటింగ్ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాత్రమే చెప్పుకోదగ్గ ఓట్లను సాధించారు. మిగిలినవారు నామమాత్రంగానే ఓట్లు సాధించారు.

## ఇండ్లు మధ్యన బ్రాందీ షాపులు పెట్టొద్దు





- బ్రాందీ షాప్ పై దశలవారు పోరాటం చేస్తాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్.

తిరుపతి మార్చ్ 05 ( సికే న్యూస్) తిరుపతి రూరల్ మండలం సాయి నగర్ గ్రామపంచాయతీ రెసిడెన్షియల్ ఏరియాలో నూతనంగా ఏర్పాటు చేయదలచిన బ్రాందీ షాపును తక్షణమే నిలుపదల చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్ చేశారు తిరుపతి శ్రీ పద్మావతి బైరాగి పట్టెడ రోడ్డు నుండి అవిలాలకు పోయే దారిలో గృహ నిర్మాణం ప్రాంతాల మధ్య బ్రాందీ షాప్ పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో బ్రాందీ షాపుకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు ఈ ధర్నా నుద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ తిరుపతి రూరల్ సాయి నగర్ గ్రామపంచాయతీ లో తిరుమల తిరుపతి దేవస్థానం లో పనిచేస్తున్న ఉద్యోగులు పనిచేసే విశ్రాంతి తీసుకుంటున్న ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ఇక్కడ నివాసం ఉంటున్నారని అదే పద్ధతులలో ఓ పక్క 50వేల మంది పైగా అప్పులు తీసుకుంటున్నటువంటి ఇండియన్ బ్యాంకు మరోపక్క 60 పడకల హాస్పిటల్ సుమారు మూడు స్కూల్లు ఇక్కడ నడుపుతున్నాయని ఇలాంటి ప్రాంతంలో బ్రాందీ షాప్ పెట్టడానికి ఎక్సైజ్ అధికారులు ఎలా అనుమతిని మంజూరు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు మహిళలు రోజు వెయ్యి మంది అప్పులు కోసం ఇదే దారిలో వచ్చి బ్యాంకులో డివైడర్ పైన కూర్చుంటారని ఇక్కడ మద్యం తాగి రోడ్డు మీదనే విచ్చలవిడి గా అసాంఘిక చర్యలు పెరిగిపోయి శాంతి భద్రతలకు విగాథం కలిగే ప్రమాదం ఉన్నందున ఇక్కడ బ్రాందీ షాపు అనుమతిని రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎక్స్ఛేంజ్ అధికారులు చెప్పిన చూచిచూన్నట్టు వ్యవహరించడం సరైంది కాదని అందుకోసమే అసలు వారు పోరాటానికి పిలుపునిచ్చామని తెలియజేశారు రేపు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తూ ఉన్నామని ఈనెల 10వ తారీఖున సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించబోతున్నామని ధర్మాలకు సాయి నగర ప్రజలు ప్రజాసంఘాలు లింగేశ్వర నగర్ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని వైన్ షాప్ ఎత్తే అంతవరకు ప్రజలకు సిపిఐ అండగా ఉంటది అని తెలియజేశారు ఈ ధర్నా కార్యక్రమం సాయి నగర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య నగర కార్యదర్శి జే విశ్వనాథ్ జిల్లా సమితి సభ్యులు ఎన్ శ్రీరాములు యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ పద్మనాభం రెడ్డి ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజ్ జిల్లా అధ్యక్షులు శారులత మహిళా సంఘం నగర అధ్యక్షులు రత్నమ్మ ప్రమీల కామాక్షి గుర్రప్ప సూరి అల్లాబక్షు తదితరులు పాల్గొన్నారు

## వెరై'టీ' కబుర్లు ఆధునిక రచ్చబండలుగా దుకాణాలు

- ప్రకాశం జిల్లాలో క్రొత్త పుంతలు తొక్కుతున్న చాయ్ దుకాణాలు
- దుకాణాల సంఖ్య గణనీయంగా ఏర్పాటు పాల వినియోగం పెరుగుదల

ఒంగోలు మార్చ్ 05 ( సికే న్యూస్) స్నేహితులు, పరిచయస్థులు, బంధువులో ఆకస్మాత్తుగా రహదారిపై తారస పడినప్పుడు 'అలా కూర్చొని మాట్లాడుకుందాం..' అంటూ సమీపంలోని కేఫ్లు, టీ దుకాణాల వద్దకు దారి తీయడం ఇప్పుడు పరిపాటిగా మారింది. కాసేపు విశ్రాంతి తీసుకోవాలనుకున్నా.. ఏదేని విషయమై హితులతో చర్చించాలన్నా ఇప్పుడు అవే వేదికలయ్యాయి. దీంతో ఆయా చోట్లు సరదా కబుర్ల నుంచి అంతర్జాతీయ రాజకీయాల వరకు సాగే పిచ్చాపాటీ ముచ్చట్లకు అధునీక రచ్చబండలుగానూ మారాయి. నిర్వాహకులు కూడా అనేక రకాలు అందిస్తూ తాము ఉపాధి పొందుతూ... ఇతరులకు బతుకుదెరువు చూపుతూ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు.జిల్లాలో దొడ్ల, హెరిటేజ్, జర్సీ, సంగం, విజయ, కృష్ణ, అమూల్,ఇతర డెయిరీల పాలు లక్షల లీటర్ల వరకు అమ్ముడవుతున్నాయి. వీటికి అదనంగా పాడి రైతులు విక్రయాలు సాగిస్తున్నారు. ఇందులో 65 వేల లీటర్ల పాలను హెూటళ్లు, టీ దుకాణాల్లో ఉపయోగిస్తున్నారు. ఫ్యాట్ను బట్టి ధరలు ఉండగా.. దాదాపు లీటరుకు రూ.65 వెచ్చించి టీ దుకాణ యజమానులు పాలు కొనుగోలు చేస్తున్నారు.

వినియోగదారుల అభిరుచులే తేనీటి వ్యాపారానికి మూలం. తాటిబెల్లం, బెల్లం ఉపయోగించి చేసే టీలకు ఆదరణ పెరిగింది. అల్లం, సొంటి, బాదం, పిస్తా, థమ్, బ్లాక్, కడక్, ఇలాచీ, లెమన్, మసాలా, గ్రీన్, కశ్మీర్, చక్కెర లేనివి, రాగి మాల్ట్, కోల్డ్ కాఫీ, లెమన్ ఐస్జీతో పాటు కాఫీ, బూస్ట్, హార్లిక్స్ తదితర రకాల టీలను విక్రేతలు అందుబాటులో ఉంచుతున్నారు. జిల్లావ్యాప్తంగా రోజూ 7.80 లక్షల కప్పుల టీలు, కాఫీల అమ్మకాలు సాగిస్తున్నారు. ఇవన్నీ వేల సంఖ్యలో జీవనోపాధినిస్తున్నాయి. పగలు బిస్కెట్లు తింటూ టీ తాగే వారు.. సాయంత్రం వేడివేడి బజ్జీలు కూడా కోరుకుంటున్నారు. దీంతో నిర్వాహకులు వినియోగదారుల కోసం ఆయా దుకాణాల్లో మిర్చి, ఎగ్, బీరా, ఆకు, పెరుగు, తమలపాకు, వంకాయ, బ్రెడ్ బజ్జీలు, పెరుగు వడ, మామిడి అల్లం మసాలా, బోండా, పునుగులు ఇలా వివిధ రకాల ఆహార పదార్థాలూ విక్రయిస్తున్నారు. మరికొందరికి ఉపాధి చూపుతున్నారు.వెంకట్ అనే యువకుడు ఒంగోలు నగరంలోని ఒక బంగారు నగల దుకాణంలో తొమ్మిదేళ్లు పనిచేశారు. సొంతంగా ఏదైనా వ్యాపారం చేయాలనే ఆలోచనతో టీ దుకాణం ప్రారంబించారు. రుచిగా, శుచిగా అందిస్తుండటంతో వినియోగదారుల ఆదరణ పెరిగింది. రోజూ 75 లీటర్ల పాలు, ఇతర సామగ్రి ఇద్దరు మాస్టర్లు, ముగ్గురు సహాయకులకు



కలిపి పెట్టుబడి రూ.పది వేల వరకు అవుతోంది. అయినా ఖర్చులు పోనూ రోజుకు రూ.రెండు వేల వరకు మిగులుతోందంటారు. సొంతంగా వ్యాపారం చేస్తూ అయిదుగురికి ఉపాది కల్పిస్తున్నందుకు ఆనందంగా ఉందని చెబుతారు.మార్కాపురం పట్టణానికి చెందిన అరుగురు స్నేహితులు తమ విధులు ముగించుకుని రోజూ సాయంత్రం ఒక కేఫ్ లో కలుసుకునే వారు. అక్కడ మాట్లాడుకోవడానికి అనువుగా స్థలం లేకపోవడం, టీ రుచి నచ్చకపోవడంతో సొంతంగా తామే వ్యాపారం చేయాలని నిర్ణయించుకున్నారు. విశాల స్థలంలో నెలకొల్పారు. 15 రకాల టీలు విక్రయిస్తూ. వినియోగదారుల ఆదరణ చూరగొన్నారు.

## పోరాటాలను మరింత పట్టుదలతో కొనసాగిద్దాం...కె ఎస్ లక్ష్మణరావు..

గుంటూరు. . మార్చ్ 05 ( సికే న్యూస్) కృష్ణా –గుంటూరు పట్టభద్రుల ఎన్నికల ఫలితాలు వచ్చాయి. ఫలితాలు మనకు అనుకూలంగా రాలేదు. అందుకు కారణాలు అనేకం. గ్రాడ్యుయేట్ ఎన్నికలను ప్రత్యర్థులు రాజకీయపరం చేసారు. చివరకు పిడిఎఫ్ అభ్యర్థిపై దుష్ప్రచారం చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయ వర్గాల మధ్య చీలిక తెచ్చారు. కోట్లు ఖర్చు చేశారు. అనేక చోట్ల ఎన్నికల రోజు, దొంగ ఓట్లు, అక్రమాలు చోటుచేసుకున్నాయి. అధికార యంత్రాంగం కూడా సహకరించింది. ఇలా ఎన్నో..

అయినా పిడిఎఫ్ కు వేల మంది తమ ఓట్లు వేశారు. ఇప్పుడు పిడిఎఫ్ పై బాధ్యత పెరిగింది. ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు అనేక సమస్యలు ఉన్నాయి. నిరుద్యోగ యువత, రైతులు పలు ఇబ్బందులు పడుతున్నారు. కాంట్రాక్ట్, అవుట్ - సోర్సింగ్, అనేక రంగాల్లో పనిచేస్తున్న చిరు ఉద్యోగులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు.


పిడిఎఫ్ అభ్యర్థి గెలుపు కోసం చక్కటి కృషి జరిగింది. వందల మంది కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి పిడిఎఫ్ తరపున ప్రచారం చేశారు. ప్రతి కార్యకర్తకు హృదయపూర్వక అభినందనలు. సమస్యలపై మన పోరాటాలను కొనసాగిద్దాం. ఫలితాలు నిరుత్సాహపడటానికి కాదు. భవిష్యత్ పోరాటాలకు సిద్ధమవ్వమని ఒక చక్కటి హెచ్చరిక. మరింత అవగాహనతో, చైతన్యంతో,సమాలోచనతో, సమైక్యతతో. పోరాటాల మార్గం వైపు కదులుదాం.

## మాస్టర్ ప్లాన్ రోడ్లలో పార్కింగ్ వాహనాలు తొలగించండి.

**కమిషనర్ ఎన్.మౌర్య.**

తిరుపతి మార్చ్ 05 ( సికే న్యూస్) నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన మాస్టర్ ప్లాన్ రోడ్లు, ఫ్రీ లెఫ్ట్ ల వద్ద అడ్డదిడ్డంగా పార్కింగ్ చేసిన వాహనాలను తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో వచ్చిన ఫిర్యాదుల మేరకు మంగళవారం ఉదయం 41, 35 వార్డుల్లో డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునిక్రిష్ణ, ఇంజినీరింగ్, హెల్త్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో కొత్తగా వేసిన మాస్టర్ ప్లాన్ రోడ్లలో వాహనాలను నెలల తరబడి అడ్డదిడ్డంగా పార్కింగ్ చేయడం వలన రాకపోకలకు ఇబ్బందిగా ఉందని పలు పిర్యాదులు వచ్చాయని అన్నారు. పరిశీలించామని వెంటనే ఆ వాహనాలు తొలగించే ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. అలాగే అక్కడక్కడ మురుగునీటి కాలువలు లీక్ అవుతున్నాయని వాటిని మరమ్మత్తులు చేయిస్తున్నమని అన్నారు. ఇండ్ల వద్ద కాలువల్లో చెత్త వేయడం వలన ఈ పరిస్థితి వస్తోందని, ప్రజలు చెత్తను మీ ఇండ్లకు వచ్చే మా సిబ్బందికి అందించి సహకరించాలని అన్నారు. కాలువలు శుభ్రంగా ఉంచాలని, కింద పేరుకు పోయిన మట్టిని కూడా జెసిబి ల సాయంతో తొలగించి శుభ్రంగా ఉంచాలని అన్నారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ.లు మధు, రమణ, శిల్ప, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారి రవి, ఏసిపి మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

## 8న మార్కాపురానికి సీఎం చంద్రబాబు



ఒంగోల మార్చ్ 05 ( సికే న్యూస్) అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 8న ప్రకాశం జిల్లా మార్కాపురం రానున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించే సభ, వేడుకల్లో ఆయన పాల్గొంటారు. ఈ మేరకు కలెక్టరేట్ కు సోమవారం ప్రాథమిక సమాచారం అందింది. దీంతో కలెక్టర్ తమీమ్ అన్సారియా జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షించారు. వేదిక ఖరారు, పర్యటనకు సంబంధించి మంగళవారం పూర్తి సమాచారం అందనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మార్కాపురం పర్యటన అనంతరం ఆయన యర్రగొండపాలెం నియోజకవర్గంలోని పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టను సందర్శించనున్నట్లు సమాచారం.

## మరణించిన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత అల్లి అంజిరెడ్డి



మార్చ్ 05 ( సికే న్యూస్) చేగుంట:మెదక్ జిల్లా చేగుంట మండల్ బి కొండాపూర్ గ్రామంలో ఇటీవల కాలంలో పేదపోత మైసవ్వ మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన అల్లి అంజి రెడ్డి ఈ కార్యక్రమంలో కొండాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బేగరి రమేష్. కత్తుల నర్సిములు. కుమ్మరి చెంద్రం. పోటెల్ సిద్దిరాములు. పేదపోత చెంద్రం. గడ్డం బాలరాజు. పోటెల్ సహదేవ్. బేగరి ప్రశాంత్. తదితరులు పాల్గొన్నారు.

# పీసీని తెగ ఫాలో అవుతున్నారుగా..!

ఈషా రెబ్బా మిర్రర్ మ్యాజిక్‌తో మెరిసింది



బాలీవుడ్ సినిమాలతో పాపులర్ అయ్యి ఆ క్రేజ్ తో హాలీవుడ్ బాట పట్టింది ప్రియాంకా చోప్రా. అక్కడికి వెళ్లడం ఒక ఎత్తైతే అక్కడ పాప్ సింగర్ ని పెళ్లాడటం వల్ల అమ్మడి రేంజ్ మారిపోయింది. అంతకుముందు తన మొదటి ఆప్షన్ బాలీవుడ్ మాత్రమే ఉండేది కానీ ఇప్పుడు అది ఆఖరి ఆప్షన్ అయ్యింది. ఈ పదేళ్ల కాలంలో ప్రియాంకాకు ఎన్నో బాలీవుడ్ ఆఫర్లు ఇచ్చినా ఆమె సింపుల్ గా నో చెప్పేసిందట. ఐతే ఇన్నాళ్లకు మళ్లీ పీసీని ఇండియన్ స్క్రీన్స్ పై చూడబోతున్నాం అది కూడా మన సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలో అమ్మడు ఛాన్స్ కొట్టేసింది. అందుకే ప్రియాంక కూడా మామూలుగా ఐతే ఒప్పుకునేది కాదు కానీ జక్కన్న ప్లాన్ తెలుసు కాబట్టే ఓకే అనేసింది. ఐతే ఇన్నాళ్లు హాలీవుడ్ సినిమాలు, సీరీస్ లు చేస్తూ వచ్చిన ప్రియాంక ఈమధ్య ఇక్కడ ఆడియన్స్ తో అంత టచ్ లో లేదు. %సూశ్రీంశీ =ఘుం% – అమెరికా పోలీసులు నాకు తుపాకీ గురిపెట్టారు: సునీల్ శెట్టి ఐతే ఎప్పుడైతే మహేష్ రాజమౌళి కాంబో సినిమాకు సైన్ చేసిందో మళ్లీ అమ్మడు ఇప్పుడు ఇక్కడ ఫ్యాన్స్ ని అలరిస్తుంది. తన ప్రతి అప్డేట్ ని ఇన్ స్టాలో షేర్ చేస్తూ వస్తున్న పీసీ %సూవీదీ% 29 సినిమా ఓకే చేశాక ఇంకాస్త ఫాలోవర్స్ ని పెంచుకున్నట్టు తెలుస్తుంది. అందుకే ఈ ఫాలోవర్స్ కి ఎంగేజ్ అయ్యేలా ఇండియాలో తన ట్రిప్స్, తను వెళ్తున్న ప్రదేశాల గురించి షేర్ చేస్తుంది. మహేష్ తో ప్రియాంక చోప్రా చేస్తున్న ఈ సినిమాపై ఆకాశాన్ని అంటే అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను ఇప్పటికే మొదలు పెట్టగా త్వరలో ఫారిన్ షెడ్యూల్ ఉండబోతుందని తెలుస్తుంది. తప్పకుండా ప్రియాంక చోప్రాకి ఇది మంచి సినిమానే అయ్యేలా ఉంది. ఐతే ఈ సినిమాతో హాలీవుడ్ లో కూడా ప్రియాంక క్రేజ్ ని వాడుకునే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. మరి రాజమౌళి మహేష్ సినిమా తర్వాత మళ్లీ ప్రియాంక వరుస సినిమాలు ఇక్కడ చేస్తుందా లేదా అన్నది చూడాలి.



ఆంచల్ ముంజాల్ యొక్క ఫ్యాషన్ సెన్స్ అగ్రస్థానంలో ఉంది



## అజిత్ కూతురు అప్పుడే హీరోయిన్ అయిపోయిందా..!



ఒకప్పుడు చైల్డ్ ఆర్టిస్టులుగా నటించిన చిన్నారులంతా ఇప్పుడు హీరోహీరోయిన్లుగా వెండితెరపై రాణిస్తున్నారు. ఇప్పటికే తెలుగులో తేజ సజ్జ, సంతోష్ శోభన్, సంగీత్ శోభన్, శ్రీదివ్య, కావ్య కళ్యాణ్ రామ్, అనిక సురేంద్రన్, ఎస్తేర్ పలు సినిమాల్లో ప్రధాన పాత్రలు పోషిస్తూ కెరీర్ లో ముందుకెళ్తున్నారు. ఈ లిస్ట్ లో యువీనా పార్థవి కూడా ఇప్పుడు హీరోయిన్ గా సిల్వర్ స్క్రీన్ పై సందడి చేస్తోంది. తమిళంలో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి అలరించిన యువీనా పలువురు స్టార్ హీరోలతో కలిసి నటించింది. అమాయకపు మాటలు, అల్లరితో ఆడియన్స్ కు దగ్గరైన యువీనా మధ్యలో స్టడీస్ కోసమని సినిమాలకు దూరమైంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో బాగా యాక్టివ్ గా ఉంటున్న యువీనా రెగ్యులర్ గా తన ఫోటోలు, అప్డేట్స్ ను అందిస్తూ ఫాలోవర్లను ఆకట్టుకుంటుంది. ఒకప్పుడు ఎంతో ముద్దుగా కనిపించిన యువీనా ఇప్పుడు ఎంతో గ్లామరస్ గా కనిపిస్తోంది. 2013లో ఇవాన్ ఏ కమల్ సినిమాతో తమిళ సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది యువీనా. ఆ తర్వాత మంజాభైమా ప్యాలెస్, కత్తి సినిమాల్లో నటించింది. సూర్య, అజిత్ సినిమాల్లోనూ నటించి బాలనటిగా మంచి పేరు తెచ్చుకున్న యువీనా తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో ఎన్నో సినిమాల్లో నటించింది. వీరమ్ సినిమాలో అజిత్ తో కలిసి నటించిన ఈ చిన్నది అప్పుడే హీరోయిన్ గా మారిందేంటని అందరూ తన ఫోటోలు చూసి షాకవుతున్నారు.